నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్



మాట్లాడుతున్న చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి

సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ఎన్నికైయ్యారు. ఈ నెల 19వ తేదీనా సీపీఐ(ఎం)3వ మహాసభలు నిర్వహించిన విషయం విధితమే. మహాసభల్లో నూతన కమిటీని ఎన్ను కున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎస్.వెంకట్‌గౌడ్, మోతీరాం, కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులుగా రవీందర్, సురేష్‌గొండ, ముదాం అరుణ్, రేణుక, ఖలీల్, అజయ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని తెలిపారు. వాటికి వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

మూడు గేట్ల ద్వారా నిజాంసాగర్ నీటి విడుదల



నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాలకు మంగళవారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి 12150ల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్ట్ ఏ ఈ ఈ శివ తెలిపారు. ప్రాజెక్ట్ నిండుకుండలా ఉంది కావున మూడు గేట్ల ద్వారా గేట్ల ద్వారా 12150 క్యూసెక్కుల వరద నీటిని దిగువ మంజీర నదిలోకి వదులుతున్నట్లు వెల్లడించారు. నది పరివాహక ప్రాంతాలలోని ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులు మంజీరా నదిలోకి చేపల వేటకు వెళ్లొద్దని ఆయన సూచించారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 17.802 టీఎంసీలకు గాను ప్రస్తుతానికి ప్రాజెక్టులో 17.687 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

క్రీడలతో మానసిక ఉత్సాహం..

- పోటీల్లో పాల్గొనడంతో సమిష్టితత్వం
- ఎస్‌సిటిపిసిల స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ

నవతెలంగాణ-ఎడపల్లి

ఎన్నో సవాళ్లు.. కఠిన పరిస్థితుల్లో పోలీసు సిబ్బంది పని చేస్తుంటారని, వారికి క్రీడా పోటీలు నిర్వహించడంతో మానసిక ఉత్సాహం.. ఉల్లాసం పొందుతారని ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ అన్నారు. పోటీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొనడం వల్ల సమిష్టితత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాన్కంపేట్ గ్రామశివారులో గల నిజామాబాద్ కమిషనరేట్ పోలీస్ శిక్షణా కేంద్రంలో స్టయిఫండరీ క్యాడెటు ట్రేయిని కానిస్టేబుల్స్‌కు 9 నెలల శిక్షణ కాలంలో భాగంగా స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇన్‌చార్జి సీపీ హాజరు కాగా.. ముందుగా పరేడ్ గౌరవ వందనం స్వీకరించి, పతాకావిష్కరణ చేసి, జ్యోతి ప్రజ్వాలన అనంతరం శాంతి పావురాలను ఎగురవేసి ఈ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ విభాగంలో విధినిర్వాహణలో క్రీడలు అనేవి ఎంతో అవసరమైనవని, అందరం ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తుందని, ఎన్నో రకాలుగా వస్తాయని వాటి నుండి ఉత్సాహం, ఉల్లాసం పొందాలంటే క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. క్రీడల కోసం ప్రతిఒక్కరూ సమయం కేటాయించుకోవాలని సూచించారు. నైపుణ్యం ప్రదర్శించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కోసం కృషి చేయాలని సూచించారు.



మాట్లాడుతున్నఇన్‌చార్జి సీపీ, సీటీసీ ప్రిన్సిపల్

ఈ సందర్భంగా సి.టి.సి ప్రిన్సిపాల్ అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బి.కోటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు అనేవి సమానంగా స్వీకరించాలని, ప్రతీ ఒక్కరు గెలుపుకోసం పోరాడుతునే ఉండాలిలని సూచించారు. క్రీడలతో క్రమశిక్షణ, ఒక పనిలో అంకితాభావంతో ఉండాలని, సక్సెస్ కోసం కృషి మొదలగునవి నేర్చుకోనున్నట్టు తెలిపారు.

రాష్ట్రం నుండి వచ్చిన క్రీడాకారులకు మన నిజామాబాద్ లో కోచింగ్ క్యాంప్ నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అనియు, క్రీడాకారులు ఈ క్యాంప్ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులకు 22 నుండి 23 వరకు ఈ క్యాంప్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ముందుగా ఇంచార్జీ సీపీ వాలీబాల్ క్రీడలను ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి (ఎల్అండ్ఓ) జి.బస్వారెడ్డి, సిటిసి ఎసిపి (వైస్ ప్రిన్సిపాల్) మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి శ్రీ ఎస్. శ్రీనివాస్ రావ్, ఎ.ఆర్ ఎ.సి.పి నాగయ్య, బోధన్ ఎసిపిపి శ్రీనివాస్, సి.ఐ శివరాం, ఆర్.ఐ శ్రీపాల్ రిజర్వు ఇన్స్పెక్టర్, ఆర్.ఎస్.ఐలు క్రీడాకారులు పాల్గొన్నారు.



కాగడాను వెలిగించి క్రీడలను ప్రారంభిస్తున్న సీపీ సింధుశర్మ, తదితరులు

అకాల వర్షాలతో

అల్లాడుతున్న రైతులు



లింగంపేట్: వర్షానికి తడిసిన ధాన్యం

- సకాలంలో కొనుగోలు చేపట్టకపోవడంతో తీవ్ర నష్టం
- ఆరబెట్టిన ధాన్యం తడిచిముద్దవుతున్న వైనం



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్/లింగంపేట్

అకాల వర్షం కారణంగా రైతన్నలు అల్లాడిపోతున్నారు. ఖరీఫ్ పంట చేతికొచ్చిన సమయంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో తల్లడిల్లిపోతున్నారు. అప్పటి వరకు ఎండ కొడుతూ.. ఒక్కసారిగా భారీ వర్షం కురుస్తుండటంతో ఆరబెట్టిన ధాన్యం సైతం తడిచి ముద్దవుతున్నాయి. పలు చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక, మరికొన్ని చోట్ల ఏర్పాటు చేసినా.. కొనుగోలు ప్రారంభించకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. సోమవారం పలు వర్షం కురవగా.. మంగళవారం సైతం పలు మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం వ్యాప్తంగా మంగళవారం పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. కొందరు రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆరబోస్తుండగా మరి కొంతమంది రైతులు కోతలు కోసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో వర్షాలు కురుస్తుండటంతో ఆరబెట్టిన ధాన్యం తడిచి ముద్దవుతుండగా.. కోతకు వచ్చిన ధాన్యం రాలిపోతోంది. ఏం చేయాలో తెలియని పరిస్థితిలో రైతన్న తల్లడిల్లి పోతున్నాడు.

సోమ, మంగళవారం రెండు రోజులపాటు వర్షాలు కురవడంతో పెట్టుబడి రావడం కష్టంగా మారే అవకాశాలున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం భారీ వర్షం కురవడంతో లింగంపేట్ మండలంలోని పరమల్ల, శెట్టిపల్లి పోల్కంపేట్ కన్నాపూర్, పోతాయపల్లి అయ్యపల్లి కన్నాపూర్ గ్రామాల్లో ధాన్యం రాశులు నీటితో తడిచి ముద్ద అయ్యాయి. వేలాది కింటల్లా ధాన్యం తడిసిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరమల్ల గ్రామంలో భారీ వర్షం కురవడంతో వర్షపు నీటిలో ధాన్యం కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాలన్నీ



నాగిరెడ్డిపేట్ : లింగంపల్లిలో నీళ్లలో తేలి ఆడుతున్న వడ్లను చూపుతున్న రైతన్నలు

మరోసారి తెరపైకి జీవన్‌రెడ్డిమాల్ రగడ

- బకాయిలు చెల్లించడం లేదని ష్యూరిటీ ఉన్న వారికి నోటీసులు జారీ

నవతెలంగాణ-ఆర్మూర్

విష్ణు జీత్ ఇఫ్రా డెవలపర్ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆర్మూర్ పట్టణంలోని జీవన్ రెడ్డి మాల్ మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఆర్టీసీ అద్దె బకాయిలు చెల్లించలేదని, ఏపీఎస్ఎఫ్‌సి రుణం చెల్లింపులు జరగడం లేదని గతంలో సంచలనం సృష్టించిన విషయం అందరికీ తెలిసిందే. మళ్లీ అదే తరహాలో ఆ సంస్థకు పూచికత్తుగా ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు జారీ చేసింది. ఈ సంస్థ కార్పొరేషన్‌కు రూ.45.46 కోట్లు చెల్లించాల్సి ఉందని సంస్థ యజమాని అయిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి భార్య రజిత రెడ్డికి గతంలోనూ నోటీసులు అందజేశామని అందులో పేర్కొన్నారు. కాగా పూచీకత్తుగా ఉన్న కుటుంబ సభ్యులు బంధువులకు సైతం తాజాగా నోటీసులు ఇచ్చారు. ష్యూరిటీ కింద ఇచ్చిన భూములను స్వాధీనం చేసుకుంటామని సదరు భూముల వద్ద నోటీసులు అంటించారు. కాట్‌పల్లి గంగారెడ్డి, యల్ల నరేందర్, నక్కల లక్ష్మణ్, తమ భూములను కార్పొరేషన్‌కు ష్యూరిటీ కింద తనకా పెట్టారు. సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో భూములు స్వాధీనం చేసుకుంటామని నోటీసులను అతికించడం కలకలం రేపింది.



నోటీసులు అంటించిన అధికారులు

బైక్‌ను ఢీకొన్న స్కూల్‌బస్

- ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

విద్యార్థులను దిగబెట్టి.. తిరిగి వెళ్తున్న స్కూల్ బస్సు.. బైక్‌ను ఢీకొన్న ఘటన మండలంలోని బడా భీంగల్ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని బాబాపూర్‌కు చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ బస్సులో ఉన్న పిల్లలను గొన్‌గొప్పుల లో దించి తిరిగి భీంగల్‌కి ఖాళీ బస్ వెళుతుండగా బడా భీంగల్ గ్రామ శివారులోని రైస్ మిల్ వద్దకు రాగానే గోన్ గోపుల గ్రామానికి వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటన బైక్‌పై ఉన్న కెలావత్ రాజు, విఠల్ ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ మహేశ్ తెలిపారు.



కిలో బంగారం ఇప్పిస్తానని

రూ.17 లక్షలు కాజేత

- డీసీఆర్‌బీ డీఎస్పీ మదన్‌లాల్ సస్పెండ్
- డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ



నవతెలంగాణ-కామారెడ్డి

మోసాల పట్ల ప్రజలను అప్రమత్తంగా చేయాల్సిన ఓ పోలీస్ ఉన్నతాధికారే.. ఓ వ్యాపారికి మాయమాటలు చెప్పి రూ.17 లక్షలు కాజేశాడు. తిరిగి ఇవ్వాలని అడిగినా.. కాలయాపన చేస్తూ బెదిరింపులకు దిగడంతో సదరు వ్యాపారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీస్ ఉన్నతాధికారి బండారం బయట పడింది. వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డిలో డీసీఆర్‌బీ (డిస్ట్రిక్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) డీఎస్పీగా పని చేస్తున్న మదన్‌లాల్.. జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యాపారితో పరిచయం ఏర్పడింది. దొంగల ముఠా నుండి పట్టుకున్న దాంట్లో కిలోకు పైగా బంగారం తమ వద్ద ఉందని, ఆ బంగారం ఇస్తానని వ్యాపారి వద్ద రూ.17 లక్షలు తీసుకున్నట్టు సమాచారం. తదనంతరం బంగారం ఇవ్వకపోగా, డబ్బులు సైతం అడిగినా ఇవ్వలేదు. దీంతో విసిగిపోయిన సదరు వ్యాపారి పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆయనను సస్పెండ్ చేస్తూ డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. విచారణ కొనసాగుతున్నట్టు సమాచారం.



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైస్ ఛాన్సలర్, బోధన్ ఎమ్మెల్యే, తదితరులు

టీయూ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సీఎంను కలిసిన వైస్‌ఛాన్సలర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వైస్ ఛాన్సలర్ బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ టి. యాదగిరిరావు మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డితో కలిసి హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని , అందుకే అత్యంత పారదర్శకంగా విద్యా రంగంలో విశేష అనుభవం ఉన్న ఆచార్యులను మాత్రమే యూనివర్సిటీలకు ఉపకులపతులుగా నియామకం చేపట్టామని అన్నారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావుని ఉద్దేశించి విద్యారంగంలో అత్యంత అనుభవం ఉన్న మీరు తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో తెలంగాణ యూనివర్సిటీ నుంచి రాష్ట్రంలో మోడల్ యూనివర్సిటీగా తీర్చిదిద్దడం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలని యూనివర్సిటీ లో మౌలిక వసతుల ఏర్పాటుకు సరియైన ప్రణాళికలతో వస్తే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ నెల 26, 27న

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

- జయప్రదం చేయండి : జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 26, 27 న జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శి రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈనెల 26 27న సిపిఎం జిల్లా మహాసభలు స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియల్ లో నిర్వహించటం జరుగుతుందని 26న బహిరంగ సభ ఉంటుందని ఈ మహాసభలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, పాలడుగు భాస్కర్ , జ్యోతి, హాజరవుతున్నారని తెలిపారు. గత మూడు సంవత్సరాల కాలంలో జిల్లాలో జరిగిన ఉద్యమ సమీక్షను చేసుకొని 53 సంవత్సరాల కు భవిష్యత్ కార్యాచరణను ఇప్పుడు నుంచి కోవటం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపటంలో వైఫల్యం చెందాయని సందర్భాల్లో ఉద్యోగ కార్మిక ప్రజా సమస్యల పైన ఉద్యమాలను నిర్వహించటంతో పాటు జిల్లా సమస్యల పైన పోరాటాలు నిర్వహించటం జరిగిందని అయినప్పటికీ ఇంకా అనేక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు సరిగా స్పందించనందున రాబోయే కాలంలో ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అందుకు ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు. 26న జరిగే సభకు జిల్లాలోని కార్మిక కర్షక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రతి వెంకట్ రాములు నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

ధాన్యం కుప్ప చేసేందుకు వెళ్లి

పిడుగుపాటుతో యువకుడు మృతి

- తండ్రికి గాయాలు



మృతి చెందిన యువకుడు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

పిడుగు పడి యువకుడు మృతిచెందిన ఘటన కామారెడ్డి నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మంద వెంకటి (26) తన తండ్రి నాగభూషణం వడ్లను కుప్ప చేస్తుండగా.. వర్షం కురవడంతో ఇద్దరు చెట్టుకిందకు వెళ్లారు. అదే సమయంలో పిడుగు పడటంతో చెట్టు కింద ఉన్న మంద వెంకటి అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి నాగభూషణానికి తీవ్ర గాయాలు కావడంతో ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అధికారులపై కలెక్టర్ సీరియస్

- షెడ్యూల్‌లో లేని కార్యక్రమాలు నిర్వహింపజేయడంతో అసహనం
- అధికారులకు చివాట్లు పెట్టి పశువులకు టీకాలు వేయకుండా వెనుదిరిగిన కలెక్టర్

నవతెలంగాణ-రామారెడ్డి

కలెక్టర్ షెడ్యూల్లో ఒక కార్యక్రమం ఉంటే, మరో కార్యక్రమాన్ని నిర్వహించడంతో కలెక్టర్ అశీష్ సాంగ్వాన్ స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మద్దికుంట లో వెలసిన శ్రీ స్వయంభూ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల గోశాలలో పశువులకు మంగళవారం గాలికుంటు నివారణ టీకాలు అందజేసే కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంది. అయితే అంతకంటే ముందే ఆలయంలో ముందుగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గల నిత్యం పారే జల బుగ్గను పరిశీలించారు. అనంతరం గోశాలలో గాలికుంటు టీకాలు వేయకుండానే ఆగ్రహంతో వెళ్లిపోయారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్, ఏడి సంజయ్ కుమార్, ఎమ్మార్వో సువర్ణ, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, మండల పశువైద్యాధికారి రామచందర్, ఎంఈఓ ఆనంద్ రావు, ఆలయ చైర్మన్ గోదారి లచ్చిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఓరగంటి నారాయణ, పూజారులు ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న పూజారులు

లక్ష రూపాయల ఎల్‌ఓసి అందజేత


ఎల్‌ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని యెల్లరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఒంటరి వజ్రమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న రనే విషయాన్ని డిసిసి డెలిగేట్ తలారి సుధాకర్, సీనియర్ నాయకులు కర్న మ్మోహన్, ఎన్ఎస్ యుఐ రూరల్ అధ్యక్షులు ఆశిష్, గ్రామ శాఖ అధ్యక్షులు షారుక్ లు కలిసి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి దృష్టికి తీసుకుని వ్శెళ్లారు. చికిత్స నిమిత్తర లక్ష రూపాయలను మంజూరు చేయించి ఎల్‌ఓసిని ఆయన కుమారుడికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ముజాహిద్ ,వి రాజన్న తదితరులు ఉన్నారు.

సిఎస్‌సి ఆధార్ సేవ కేంద్రంలో మెరుగైన సేవలందించాలి

- అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్

నిజామాబాదు జిల్లా కేంద్రంలోని ఆదర్శ నగర్‌లో సిఎస్‌సి ఆధార్ సేవ కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్ . కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ .. కామన్ సర్వీసు సెంటర్ (సీఎస్‌సీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) ద్వారా నెలకొల్పబడిన సెంటర్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలనందించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నిటికి ఆధార్ ముఖ్యమని, ప్రజలు సైతం ఈ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నిజామాబాదు మున్సిపల్ కమిషనర్ మకరందు , ఆర్డీఓ రాజేంద్ర కుమార్ , తహసీల్దార్లు నాగార్జున (నార్త్), బాలరాజు (సౌత్), ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్, సి ఎస్ సి జిల్లా మేనేజర్ గౌతమ్ మ్యాకల పాల్గొన్నారు.

జీవో ప్రకారం డాటా ఎంట్రీ ఆపరేటర్లకు వేతనాలు చెల్లించాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని సివిల్ సప్లై కార్పొరేషన్‌లో డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం ఏఐటీయూసీలో చేరినట్టు తెలిపారు. వీరికి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య నాయకులు పి సుధాకర్, పి .హనుమాన్లు, ఎస్. దేవేందర్ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, ఔట్సోర్సింగ్ పద్ధతిన వీరిని రాష్ట్ర ప్రభుత్వం నియమించిందన్నారు. ఆపరేటర్లకు కేటాయించిన జీవో ప్రకారం వేతనాలను చెల్లించకుండా తక్కువ వేతనాలతో పనిచేయించుకోవటం అంటే శ్రమ దోపిడీకి పాల్పడటమేనని అనారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను హమాలీ, స్వీపర్ కార్మికుల మాదిరి సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారానే వేతనాలు చెల్లించి ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేరిన వారిలో కే. పవన్, ఎండి.నజీర్ అహ్మద్, బి.సునీల్, టి.సందీప్, పి.గోపి, ఎం.దేవ్‌సింగ్, జి. హరికృష్ణ ,కె .లక్ష్మణ్ ఉద్యోగులు జాయిన్ అయ్యారు.

బాల్కొండ ఖిల్లాను సందర్శించిన ఉన్నతాధికారులు



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని పురాతన "అల్లకొండ"(బాల్కొండ) ఖిల్లాను రాష్ట్ర పురావస్తు శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మంగళ వారం స్పెషల్ ఆఫీసర్ ధీరజ్ బృందం, నిజామాబాద్ పురావస్తు శాఖ మ్యూజియం ఇన్చార్జి టి.రాజేందర్ సందర్శించారు. ఖిల్లా భూముల్ని పరిశీలించారు. ముందుగా బాల్కొండ పెద్దమ్మ ఆలయం వెనుక, శుక్రవారం దేవి ఆలయం పక్కన ఉన్న గుమ్మా టాలను , ఆర్మూర్ గైని,అలాగే ఖిల్లా సింహ ద్వారాలపైన మొలచిన చెట్లతో వచ్చిన పగుళ్ళని పరిశీలించారు. .ఖిల్లా లోని ప్రధాన కట్టడాలను, ఖిల్లా లో సొరంగ మార్గాలు, కొండపైన ఉన్న శివాలయంతో పాటు సైదనాభి ఘోరి, కందకాలు, వీర హనుమాన్ ఆలయం నుండి ముదిరాజు వీధి గుట్టల వెంబడి ఖిల్లా భూముల్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రత్యేక అధికారి బృందానికి నిజామాబాద్ పురావస్తు శాఖ మ్యూజియం ఇన్చార్జి టి.రాజేందర్ ఖిల్లాకు సంబంధించిన పలు కట్టడాల గురించి వివరించారు. అధికారుల వెంబడి అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసం సత్య నారాయణ, కార్యనిర్వహన అధ్యక్షులు బ్రహ్మా రౌతు నర్సింగ్ రావు,సంయుక్త కార్యదర్శి డి.పవన్ కుమార్, సంతోష్ కుమార్,బి.ఆర్.నరేష్ కుమార్ అధికారులతో ఉన్నారు.

ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం డిఎ, పిఆర్‌సి పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కిషన్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన ఓల్డ్ పెన్షన్, కామన్ సర్వీసెస్ రూల్స్, పెండింగ్ డిఎలు, పిఆర్‌సి అమల్లోకి తీసుకురావడం వంటి హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 28న తహసిల్దార్‌లకు వినతి పత్రాలు ఇవ్వాలని, నవంబర్ 5న కలెక్టరేట్ వద్ద ధర్నా, నవంబర్ 23న చలో ఇందిరా పార్క్ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ఆందోళన కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డివిజన్ కార్యదర్శులు శంకర్ గౌడ్, ఆనంద్, మండల కార్యదర్శి రమేష్, మాసం శ్రీనివాస్, జి. రవీందర్, సాంబార్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ రూరల్ : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో భాగంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలినట్టు జిల్లా కార్యదర్శి మేల్ల రాజ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, మండల బాధ్యులు తోపారం కిషన్, రమణ, భూమేశ్వర్, శ్రీధర్ ,వినోద శ్రీ ,లావణ్య నర్సింలు, పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి


వినతి పత్రం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్రావు కోరారు. మంగళవారం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గహంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కి తెలంగాణ ఆల్ పెన్షనర్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని, నగదు రహిత వైద్యం అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో అనుమతించాలని, పేరివిజన్ కమిషన్ రిపోర్ట్ తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి ఈవిల్ నారాయణ, జిల్లా నాయకులు మధుసూదన్, కష్టారావు, తదితరులు పాల్గొన్నారు.

కొమురంభీం ఆశయాలను సాధిద్దాం

- నాయక పోడ్ జిల్లా అధ్యక్షులు వాసవి సాయినాథ్
- ఘనంగా కొమురం బీమ్ జయంతి వేడుకలు


నిజామాబాద్ రూరల్: కొమురం బీమ్ విగ్రహానికి పూలమాల వేసిన పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆదివాసులు అన్ని రంగాల్లో వెనుక బడి ఉన్నారని, చదువు నే ఆయుధంతో ముందుకు వెళ్లాలని, అప్పుడే ఏదైనా సాధించవచ్చని నాయక పోడ్ జిల్లా అధ్యక్షులు వాసవి సాయినాథ్ అన్నారు. మంగళవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి 123 వ కొమరం భీమ్ జయంతిని ఆదివాసీ నాయక్ పోడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వాసరి సాయినాథ్ మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పోరాట వీరుడు అడవి బిడ్డ అడవి పులి కొమరం బీమ్ ఆశయాలను సాధిద్దామని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి శేఖర్, నాయకులు వి మోహన్, సి హెచ్ శ్రీనివాస్, సాయిలు, కిషన్, బాలయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ : కొమరం భీమ్ జయంతి సందర్భంగా మల్లారం గ్రామంలో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు మీసాల మధుకర్ రావు , నిజామాబాద్ మండల మాజీ వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, ధర్మారం మాజీ సర్పంచ్ రామ్ గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు, ఆదివాసి న్యాకపొడ్ కుల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

సిరికొండ : ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక స్వయంపాలన, అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమురం భీమ్ అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అన్నారు. కొమురం భీమ్ 123వ జయంతి సందర్భంగా సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం నర్సయ్య మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901 లో జన్మించి, దేశానికి స్వాతంత్రం రాకముందే 'జల్ జంగల్ జమీన్' నినాదంతో పోరాటం చేశారన్నారు. ఆదివాసీలకు స్వయం పాలన నినాదంతో 'జోడేఘాట్ తిరుగుబాటు' ఉద్యమం మహోజ్వల చరిత్రగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గోండు గిరిజనుల ప్రత్యేకసంస్కృతి, సంప్రదాయాలను ఆవిష్కరిస్తూ అడవి బిడ్డల హక్కులైన 'జల్, జంగల్, జమీన్ హమారా' నినాదం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురంభీం పోరాట గాధను 'కొమరం భీం చిత్రంగా ప్రభుత్వమే 1990లో తెరకెక్కించిందన్నారు. అది 1991లో నంది అవార్డును సొంతం చేసుకోవడం కొమురంభీం జీవితం, పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : మండలం లోని చేపూర్ గ్రామంలో ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం గ్రామ అధ్యక్షులు మేడిపల్లి గిరీష్, రాటం భూమన్నల ఆధ్వర్యంలో మంగళవారం ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో నైజాం సర్కారుతో పోరాడిన కొమురం భీం 123వ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఆదివాసి నాయకపోడ్ సంఘ సభ్యులు 50 మంది పాల్గొన్నారు.

ముప్కాల్ : మండల కేంద్రంలో ఆదివాసీ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కంచు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కొమరం పోరాట స్ఫూర్తి కొనియాడారు. కార్యక్రమంలో నాయకపోడు సంఘం అధ్యక్షులు కంచు శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచు సతీష్, కంచు విజయ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, కచ్చితంగా 500 రూపాయల బోనస్ పొందాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కోరారు. మోపాల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. 20 లక్షల రూపాయలతో హెల్త్ సబ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. కంజర్ గ్రామ శివారులో నిర్మించిన సొసైటీ గోదామును మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే రైతులకు మహర్దశ ప్రారంభమైందని అన్నారు. నాణ్యమైన విత్తనాల అందించడంలోనూ సరైన సమయంలో ఫర్టిలైజర్ అందించడంలోనూ ప్రభుత్వం రైతులకు చేయూతనందించిందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోనే తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, రాష్ట్రంలో కోటి 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇంత దిగుబడి రావడం రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారీ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కలిసి ఉన్నప్పుడు కూడా ఇంత దిగుబడి ఏరోజు రాలేదని అన్నారు. రైతుల నుండి కడ్తా తీయకుండా చూస్తామని తెలిపారు.

ఇప్పటికే ఐదు గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని, బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే అని, వారి మాటలను రైతులు ప్రజలు మోసపోవద్దని, కచ్చితంగా రుణమాఫీ చేసి తీరుతామని, ఇప్పటివరకు 18వేల కోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ నెల ఆఖరిలో ఇంకో ఐదు వేల కోట్లతో వారికి కూడా మాఫీ చేసి తీరుతామని ఆయన తెలిపారు. అలాగే 125 కోట్ల రూపాయలతో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ని త్వరలో ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. కేటీఆర్, హరీష్ రావును ఉద్దేశచి మాట్లాడుతూ ఇద్దరు 420లని, తోడుదొంగలని వారి ఆస్తులు వేలకోట్ల పెంచుకున్నారే తప్ప ప్రజల గురించి ఆలోచించలేదని విమర్శించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రైతులకు ఇంకా అనేక సంక్షేమ ఫలాలు అందుతాయని, ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మవద్దని అన్నారు.

వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, మోపాల్ మండల అధ్యక్షుడు సాయి రెడ్డి, భాస్కర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి, మోపాల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రసాద్, సతీష్ రావు, అనిల్ రెడ్డి,పి శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో 'డెలివరీ బాయ్స్' ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద ఒక రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నైపుణ్యం కలిగిన కార్మికులకు దుబాయ్ (యుఎఇ)లో బైక్ రైడర్ (డెలివరీ బాయ్స్) అధిక డిమాండ్ ఉందనిజిల్లా ఉపాధి అధికారి బి.పి.మధుసూదన్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తాయని, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో (టాంకాం) అభ్యర్థులకు సహాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ఉద్యోగం కోసం దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు తప్పనిసరిగా కనీసం పదవ తరగతి ఉతీర్ణత కలిగి ఉండాలని, సంవత్సరాలు ఇండియన్ టు వీలర్ డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్ తప్పనిసరిగా ఉండాలని, 21 నుండి 40 సంవత్సరాలు వయసు ఉండాలని తెలిపారు. ఏదైనా జొమాటో, స్విగ్గి ఫుడ్ డెలివరీలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 25 న జిల్లా ఉపాధి కార్యాలయం, ఐటీఐ క్యాంపస్, శివాజీ నగర్, నిజామాబాద్‌లో ఉంటుందని, ఈ డ్రైవ్ ను ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం వెబ్ సైట్ www.tomcom.telangana.gov.inని సందర్శించాలని, ఈ ఫోన్ నెంబర్ 8019459189, 9440049937, 9440051452 లకు సంప్రదించాలని తెలిపారు.

జెసిఐ ఇందూర్‌కు ఉత్తమ పురస్కారాలు


అవార్డు అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

19, 20న హైదరాబాద్‌లో జెసిఐ బంజారా హైదరాబాదు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "గోవిందం " జోన్కాన్‌లో జెసిఐ ఇందూర్ మనోజ్ కుమార్ అధ్యక్షతన చేసిన వివిధ కార్యక్రమాలకు అవార్డ్స్ లభించాయి. ముఖ్యంగా.. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సెల్ఫ్ డిఫెన్స్, జె సిఐ వారోత్సవాలకు పబ్లిక్ రిలేషన్స్, కమ్యూనిటీ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలు, ఎడ్యుకేషన్ సపోర్ట్, ఉత్తమ మాజీ జోన్ ఉపాధ్యక్షులుగా సెనేటర్ విజయానంద్‌కు అవార్డ్స్ లభించాయి. ఈ అవార్డ్స్ జోన్ అధ్యక్షులు గోవింద్ కంకానీ, జోన్ డైరెక్టర్ శ్రేయ దీక్షిత్, రుబిన మధనీ, నికేలు గూండా, జోన్ అధికారులు సుచిత్ర కతూరి, బంగారాజు, నర్రాపురం రాజు, గుంటి సొంతోష్ అందచేశారు. ఈ అవార్డ్స్ జోన్ కోఆర్డినేటర్ నయన్, పూర్వ అధ్యక్షులు విజయానంద్, లావణ్య, నిపున్ అందుకున్నారు.

గర్భిణులకు ఉచిత రక్తపరీక్ష నిర్వహించాలి

- జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంజన


మాట్లాడుతున్న జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంజన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీల లిస్టు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రతి సోమ, మంగళవారాల్లో ఎంత మంది గర్భిణీ స్త్రీలు చికిత్సకు వస్తున్నారని, వివరాలు ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీకి ఉచిత రక్తపరీక్ష నిర్వహించాలని ల్యాబ్ టెక్నీషియన్ అనితను జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ అంజన ఆదేశించారు. మంగళవారం ఇందల్‌వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నిఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులను పరిశీలించి ఫార్మసిస్ట్ విజయలక్ష్మిని మందుల కొరత గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలకి ఇచ్చే టీకాల పంపిణీలో జాప్యం చేయరాదని, ప్రతి ఒక్క శిశువుకు టీకా అందే విధంగా చూడాలని ఫార్మసిస్టుకు సూచించారు. ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ ఉపకేంద్ర పరిధిలో అన్ని కార్యక్రమాలు పూర్తిగా అమలు అయ్యేలా చూడాలని, గర్భిణీ స్త్రీల నమోదును 100శాతం పూర్తి చేయాలని సిబ్బంది సూచించారు. 12 వారాల్లోపే గర్భిణీ స్త్రీని నమోదు చేయాలని తెలిపారు. ఐరన్ ఫోలిక్ మాత్రలు అందరికీ అందజేయాలని అన్నారు. హైపర్ టెన్షన్, డయాబెటిక్ వ్యాధిగ్రస్తుల వివరాలను తెలుసుకున్నారు. వారికి సరిపడా మందులు అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు డెంగ్యూ కేసుల వివరాలు తెలుసుకొని ఆ కేసుల ఇంటి చుట్టూ లార్వా సర్వే దోమల నివారణ, లార్వా నివారణకు మందులు స్ప్రే చేయాలని పై విషయాన్ని గ్రామ కార్యదర్శికి తెలియజేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి వైశంకర్ ,ఆరోగ్య పర్యవేక్షకులు దేవపాల, ఆరోగ్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

ఎంఎడ్ పరీక్ష ఫీజు టైం టేబుల్ విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఎం. ఎడ్ మొదటి సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్ష ఫీజు టైం టేబుల్ అక్టోబర్/ నవంబర్- 2024 బ్యాచ్ విద్యార్థులకు మాత్రమే అపరాధ రుసుము లేకుండా తేదీ 28-10-2024 లోపు చెల్లించాలని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుంతో 1-11-2024 చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఎంఎడ్ మొదటి సెమిస్టర్ బ్యాక్లాగ్ (2023 బ్యాచ్) ఒక సబ్జెక్ట్‌కు 300 రూపాయలు, రెండు సబ్జెక్టులకు 600 రూపాయలు, అంతకుమించి సబ్జెక్టులకు 1500 రూపాయలు ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరిచినట్టు పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- చైర్మన్ చెలిమెల మల్లికార్జున్


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ మల్లికార్జున్

నవతెలంగాణ-ధర్పల్లి

ప్రభుత్వం రైతుల సౌకర్యంకోసం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి బోనస్ పొందాలని ధర్పల్లి సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లికార్జున్ అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, ఏఎంసి డైరెక్టర్ మంగీత్య నాయక్ లతో కలిసి గోవింద్‌పల్లి, దుబ్బాక, డీబి తండాల్లో కొనుగోలు కేంద్రాలు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సన్నాలకు, దొడ్డు వరి వేరు వేరుగా కొనుగోలు చేస్తుందన్నారు.. సన్నాలు పండించిన రైతులకు ప్రభుత్వం బోనస్ అందిస్తుందని, వారం రోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ కానున్నాయని తెలిపారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా, లారీల సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో సీఈఓ గుజ్జుల సంతోష్ రెడ్డి,చెలిమేల శ్రీనివాస్, డైరెక్టర్లు పోత రాజు, నౌసి లాల్, బాలు నాయక్, రెడ్డి, ప్రతాప్ గౌడ్,గోవర్ధన్, పోతన్న, విజయ్, లాల్ సింగ్, గున్నయ్య, పేమలత, సాయి, సి హెచ్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భిక్కనూర్



చేపలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని జంగంపల్లి గ్రామంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చెరువులో చేపలను మంగళవారం విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మత్స్య శాఖ ఆధ్వర్యంలో 100శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను విడుదల చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రజిత, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి, అధికారులు, మత్స్యకారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-గాంధారి



తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేక అధికారి బావయ్య

మండలంలోని వివిధ గ్రామాలను మండల ప్రత్యేక అధికారి బావయ్య మంగళవారం తనిఖీ చేశారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఎల్ఆర్ఎస్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పొతంగల్‌కలాన్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం అదే గ్రామంలోని హరిజనవాడలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ



అట్టలు పంపిణీ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో రెంజల్ బేస్‌లో గల నిజామియా పాఠశాలలో ముస్లింల మత గురువు గౌసియా ఆజామ్ దస్తగిరి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌసియా ఆజామ్ దస్తగిరి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు వారికి ఉపయోగపడేలా పరీక్ష అట్టలను పంపిణీ చేయడం అభినందనీయమని, విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాకీ పియా, సుల్తాన్, మజీద్, ముక్తర్ ఇమామ్, అబ్దుల్ జీలని వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సనా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న కార్యకర్త సస్పెండ్

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని జువ్వాడి గ్రామానికి చెందిన వినయ్ కుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీసా గణేష్ ప్రకటించారు. నాయకులు, కార్యకర్తలు ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి పట్టణ అధ్యక్షుడు సంఘని బాబా, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, గుర్రం సంతోష్, భూమేష్, బాలకిషన్, మధు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతిచెందిన సఫాయి కార్మికుడు దుర్గయ్యకు బజాజ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ డబ్బులు మంజూరు కావడంతో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ చేతుల మీదుగా ఇన్సూరెన్స్ డబ్బుల చెక్కును అందించారు. దుర్గయ్య మృతి చెందడంతో అతడికి సంబంధించిన బజాజ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 80 వేల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో బజాజ్ ఇన్సూరెన్స్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్



చైర్మన్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్

కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఇటీవల కాలంలో ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టిన డిసిసి ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్‌రెడ్డిని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి మంగళవారం ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింబాద్రి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

బుద్దె రాజేశ్వర్ విగ్రహ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో నిర్మిస్తున్న స్వర్గీయ బుద్దె రాజేశ్వర్ విగ్రహ నిర్మాణానికి సాలూర గ్రామానికి చెందిన సొక్కం సాయిలు తనవంతుగా రూ.50వేలు, బచ్చు హన్మండ్లు 5000, కన్నే సాయిలు 2500 రూపాయల చొప్పున మంగళవారం విరాళం అందజేశారు. వారికి బుద్దె రాజేశ్వరన్న అభిమాన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ శాఖ.. రైతు పొలం బాట

నవతెలంగాణ-సదాశివనగర్



పొలంబాటలో అధికారులు, రైతులు

మండలంలోని మల్లుపేట గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యుత్‌శాఖ అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో భాగంగా విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యవసాయ బోరు మోటర్లకు పీవీసీతో తయారుచేసిన స్టార్టర్ బాక్స్‌లో వాడుకోవాలని, స్టార్టర్ బాక్స్‌ల వద్ద ఎర్తింగ్ చేసుకోవాలని, ప్రతి బోరు మోటర్‌కు కెపాసిటర్‌ను బిగించుకోవాలని సూచించారు. అన్ని సురక్షితమైన పద్ధతులను విధిగా పాటించాల్సిందిగా తెలియజేశారు. ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ ఇంజనీర్ ఎం.రమేష్‌బాబు, డివిజనల్ ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి, అసిస్టెంట్ ఇంజనీర్ గంగాధర్, విద్యుత్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన వరిధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా.. కొనుగోలు చేపట్టడం లేదని అన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసరావుకు ఆయన సమర్పించారు. ఆయన వెంట జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మల్లేష్, మండల నాయకులు విష్ణు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఆర్డీఓ మన్నె ప్రభాకర్
- పల్లె దవాఖాన తనిఖీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



మాట్లాడుతున్న ఆర్డీఓ మన్నె ప్రభాకర్

గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆర్డీఓ మన్నె ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని భిక్కనూర్ గ్రామంలో గల పల్లె దవాఖానను తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మందులను పరిశీలించారు. పొరపాటున కూడా కాలం చెల్లిన మందులను రోగులకు పంపిణీ చేయవద్దని, ఎప్పటికప్పుడు వాటిని గుర్తించి తొలగించాలన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగించి వారు అనారోగ్యం బారిన పడకుండా అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అంకుష్, ఏఎన్ఎం స్వరూప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దీపావళికల్లా నిర్మాణ పనులు పూర్తి చేయాలి..

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను దీపావళికల్లా పూర్తి చేయాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. పనులను ఆయన తనిఖీ చేశారు. మిగిలి ఉన్న నీటి సరఫరా పైపులైన్ల పనులు, సీసీ రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత నిర్మాణ కాంట్రాక్టర్లు ఆదేశించారు. దాదాపుగా నిర్మాణ పనులన్నీ పూర్తయ్యాయని, మౌలిక సదుపాయ పనులు కొనసాగుతున్నాయని దీపావళి లోపు పూర్తి చేయిస్తామని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్, ఎంపీఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కామారెడ్డి



మాలల కోసం జరిగే ఈ మహా పాదయాత్రను మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ఎడ్ల రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జాతీయ మాలమహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఈనెల 25న భద్రాచలం నుంచి పాదయాత్ర చేయడానికి ఏర్పాట్లు చేసినట్టు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎడ్ల రాజు తెలిపారు. 16 జిల్లాలో 35 నియోజకవర్గాల్లో డిసెంబర్ 1 వరకు పాదయాత్ర చేయడానికి ముందుకు వచ్చారని, డిసెంబర్ 1న హైదరాబాద్‌లో మాలల మహాసంగ్రామ సభ ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. దీనికి ప్రతి జిల్లా నుంచి మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మాల మాల ఉపకులాల వర్గీకరణను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి వర్గీకరణ కోసం ప్రత్యేక కమిటీని నియమించారని, ముఖ్యమంత్రి ఈ కమిటీని వెంటనే రద్దు చేయాలని లేకపోతే అడ్డుకుంటామని హెచ్చరించారు.

రక్తదానంతో ఆదర్శంగా.. అనిల్‌కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి



రక్తదానం చేస్తున్న డాక్టర్ పుట్ల అనిల్ కుమార్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీ చెందిన డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ రక్తదానం చేయడంలో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఆయన పోలీస్ శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన రక్తాన్ని అందజేస్తూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని 25వ సారి మంగళవారం రక్తదానం చేసినట్టు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ.. పోలీసు శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా, దేశంలో అత్యున్నత విద్య అయిన జంతుశాస్త్రంలో డాక్టరేట్‌ను సాధించడమే కాకుండా, మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. గతంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం పర్మల్ల గ్రామంలో రక్తదాన శిబిరాలను నిర్వహించి 149 యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేశారని, రక్తదాన సేవా కార్యక్రమాలతో పోలీసు శాఖలో ఆదర్శంగా నిలవడం అభినందనీయమని రక్తదాత డాక్టర్ పుట్ల అనిల్ కుమార్‌కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న తరఫున అభినందనలు తెలియజేశారు.

కామ్రేడ్ చింతం గంగయ్య మరణం పేద ప్రజలకు తీరని లోటు

నవతెలంగాణ-బోధన్



అంత్యక్రియల్లో పాల్గొన్న నాయకులు

కామ్రేడ్ చింతం గంగయ్య మరణం పేద ప్రజలకు తీరనిలోటని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.గంగాధర్ అన్నారు. మంగళవారం సాలూర మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన కామ్రేడ్ చింతం గంగయ్య మృతిచెందడంతో ఆయన అంత్యక్రియల్లో పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ చింతం గంగారం గ్రామంలో మండలంలో వ్యవసాయ కార్మికుల, రైతుల, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని గుర్తుచేశారు. ఆయన మరణం ఆయన కుటుంబానికే కాకుండా పేద ప్రజలకు, వ్యవసాయ కార్మిక, రైతుసంఘానికి కూడా తీరని లోటని ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగాలని కామ్రేడ్ కే గంగాధర్ పిలుపునిచ్చారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలుపుతున్నామన్నారు. ఈ అంతిమయాత్రలో సి.పి.ఐ(ఎం-ఎల్) మాస్‌లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు పుట్టి నాగన్న, జిల్లా కమిటీ నాయకులు పడాల శంకర్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పార్వతి, రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు ఒడ్డేన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె. నసీర్, ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, జిల్లా నాయకులు బీపాషా బేగం, మండల నాయకురాలు ఎం.శాంతమ్మ, నాయకులు ఇర్షద్ పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా మండలాధ్యక్షురాలిగా చంద్రకళ



సమావేశంలో పాల్గొన్న పలువురు మహిళా నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలిగా చంద్రకళను మంగళవారం నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంలో మహిళా మండల అధ్యక్షురాలిగా చంద్రకళను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు ఆదేశానుసారం నియమించినట్లు ఆయన తెలిపారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం గ్రామ అధ్యక్షులను త్వరలో నియమిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-దోమకొండ

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని ముత్యంపేట్ రోడ్డు వద్ద వాహనాలను మంగళవారం తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించని పలు వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సుబ్రహ్మణ్యం, పోలీసులు కిరణ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు




టీకాలు అందజేస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ విట్టల్

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్య అధికారి డాక్టర్ విట్టల్ పేర్కొన్నారు. 65 తెల్లజాతి పశువులకు, 80 నల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పశువైద్యాధికారి గంగరాజు, సిబ్బంది లక్ష్మణ్, నవీన్, గోపాలమిత్ర యశ్వంత్, రైతులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారిగా దివ్యశ్రీ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



బాధ్యతలు స్వీకరిస్తున్న దివ్యశ్రీ

మండలంలోని ఆత్మకూరు గ్రామంలో గల పశు వైద్యశాలలో పశు వైద్యాధికారిగా దివ్యశ్రీ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. పశు వైద్యాధికారిగా పూర్తి బాధ్యతలు స్వీకరించినట్లు గోపాల్‌పేట్ పశువైద్యాధికారి రవికుమార్ తెలిపారు.

భూమి పట్టా చేయాలి

- తహసిల్దార్‌కు దరఖాస్తు



తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-సదాశివనగర్

భూమిని తన పేరు మీద పట్టా చేయాలని కోరుతూ గంగి బుచ్చమ్మ అనే మహిళ గ్రామస్తులతో కలిసి తహసిల్దార్ గంగాసాగర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సదాశివనగర్ గ్రామ శివారులోని 278 సర్వే నెంబర్‌లో పన్నెండు గుంటల నర డమ్మీ ఖాతాలో ఉన్నట్లు పేర్కొన్నారు. 2013 సంవత్సరంలో ఐదుగురు వ్యక్తుల నుంచి ఎకరం భూమి కొనుగోలు చేయగా, పన్నెండు గుంటల నర తన పేరు మీద పట్టా కాలేదని, కొనుగోలు చేసినప్పటి నుంచి కబ్జాలోనే ఉన్నానని తెలిపారు. సాగు చేస్తున్న పెసర పంటను గ్రామానికి చెందిన కోతి దేవ రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ట్రాక్టర్‌తో దున్నివేశాడని ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు. ఆమెతో పాటు గ్రామస్తులు బండభాగి రాజు, తోకల నరేందర్, ఆస రాజు, తోకల లింగం, కొమ్ము సాయిలు, సంపతి రాజయ్య, చిన్నమని రాజయ్య తదితరులున్నారు.

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



వసతిగృహాన్ని సందర్శిస్తున్న అధికారులు

నవతెలంగాణ-దోమకొండ

గురుకులంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారిని జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గురుకుల బాలికల రెసిడెన్సీ వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలకు నాణ్యమైన విద్యను, అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజయ్‌రావు, ప్రిన్సిపాల్ సుజాత, ఉపాధ్యయులు, సిబ్బంది ఉన్నారు.

మండల పశువైద్యాధికారిగా డాక్టర్ అన్నాజనస్

నవతెలంగాణ-లింగంపేట్



మండల పశువైద్యాధికారిగా డాక్టర్ అన్న జానస్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మండల కేంద్రంలో పనిచేసిన పశువైద్యాధికారి రవికుమార్ బదిలీపై నాగిరెడ్డిపేట్ మండలానికి వెళ్లారు. ఆయన స్థానంలో అన్నాజనస్ మండల పశువైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆమెకు డాక్టర్ రవికుమార్, రమేష్ ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకుడు రవి, గోపాల మిత్రులు ఎజాజ్, రమేష్, వెంకట్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-బీబీపేట్

మండలంలోని తుజాల్పూర్ ఎంపీటీసీ సుజాత శ్రీనివాస్‌గౌడ్ చిన్న కొడుకు గత కొన్ని రోజుల క్రితం గడ్డి మందు సేవించి అనారోగ్య సమస్యతో ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్‌లో మూడు రోజుల క్రితం మరణించగా ఆ కుటుంబాన్ని మంగళవారం కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ బాలమణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి దేవునిపల్లి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తిని జనార్ధన్, మాజీ ఎంపిటిసి సభ్యులు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ పొట్టిగారి పొట్టయ్య, గ్రామ అధ్యక్షులు కత్తెర రాజేశ్వరరావు, రాజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు సభ్యులు రామగల్ల నాగరాజు, వెంగళరావు, కుమ్మరి ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ రవి మహేందర్, తదితరులు ఉన్నారు.

అక్రమంగా కలప తరలించిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-రామారెడ్డి

అక్రమంగా గిద్ద అడవి ప్రాంతంలో నుంచి సోమవారం కలపను తరలించి, గ్రామ శివారులో భద్ర పరచగా.. ఫారెస్ట్ అధికారులు గమనించి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం విచారణ చేపట్టగా గిద్ద గ్రామానికి చెందిన మధుసూదన్ కలపను తరలించినట్లు విచారణలో తేలింది. నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సెక్షన్ ఆఫీసర్ జయశ్రీ తెలిపారు. పూర్తి పర్యవేక్షణ చేసి జరిమానా కూడా విధిస్తామని తెలిపారు.

ఎంబీబీఎస్‌లో సీటు వచ్చిన పూర్వ విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన డొంకేశ్వర్ కార్తికేయ అనే పూర్వ విద్యార్థికి కరీంనగర్‌లోని కాళోజి నారాయణ ప్రతిమ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ఉచిత సీటు సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో డొంకేశ్వర్ కార్తికేయను యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోటగిరి భానుచందర్, ఆకుల లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


కార్తికేయను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

జీవో నెంబర్ 29 ను వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

జీవో నెంబర్ 29 వెంటనే రద్దు చేయాలని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులు రోజురోజుకు పెరుగుతున్నందున తెలంగాణ బీసీ గ్రాడ్యుయేషన్ ఫోరంను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బీసీ కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు దమాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎమ్మెల్సీ, స్థానిక సంస్థలో కాంగ్రెస్ పార్టీకి బీసిలు బుద్ధి చెప్తారని అన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ కొప్పు రాజేందర్ మాట్లాడారు.కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు మధు, ఎన్నారై బిసి అధ్యక్షులు నరేష్ ముదిరాజ్, వేంపల్లి శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

రత్నాకర్ తల్లికి పీసీసీ అధ్యక్షుడి పరామర్శ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇటీవల మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్ మాతృమూర్తిని పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ మంగళవారం పరామర్శించారు. కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటామని మహేష్‌గౌడ్ అన్నారు. వారి వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గడుగు గంగాధర్, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి సునీల్‌రెడ్డి, జావిద్ అక్రం, కార్పోరేటర్ బబ్లుఖాన్, రాంభూపాల్, బీఎల్ రాజు, మాజీ కార్పోరేటర్ రఘువీర్ సింగ్, మహెందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ద్విచక్ర వాహనం చోరి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో నుంచి ద్విచక్ర వాహనం చోరీ అయ్యింది. నగరంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన రాజు తన భార్య అనారోగ్యం కారణంగా సోమవారం ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. ఈ మేరకు ఆస్పత్రి ఆవరణలోని పార్కింగ్ స్థలంలో తన ద్విచక్ర వాహనాన్ని నిలిపి ఆసుపత్రి లోపలికి వెళ్ళాడు. అనంతరం తిరిగి వచ్చి చూసేసరికి బైక్ లేదు. ఎక్కడ వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో బాధితుడు ఒకటవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాపాలనను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని జోన్ 2 పరిధిలోని గోల్ హనుమాన్ ప్రాంతంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ మంద మకరంద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను విభాగాల వారీగా అర్జీలను పంపించాలని సూచించారు. అలాగే వాటిని సత్వరం పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జోన్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

11 మంది పేకటరాయుళ్లు అరెస్ట్

- 72,470నగదు, పేక ముక్కలు స్వాధీనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని నాలుగవ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు మహాలక్ష్మి నగర్ కాలనీలో దాడి చేసి పేకాట రాయుళ్లను పట్టుకున్నామన్నారు. వీరి వద్ద 72,470 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

24న యూనివర్సిటీల స్థాయి సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెల 24న కాకతీయ యూనివర్సిటీ కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల స్థాయి సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతు మంగళవారం తెలంగాణ యూనివర్సిటీలో మాదిగ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంఎస్ ఎఫ్ జాతీయ కార్యదర్శి మురళి కృష్ణ, జిల్లా ఇన్చార్జి శ్యాం మాదిగ మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణపై తీర్పు వెలువరించిన అనంతరం అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి అమలు చేయకుండా మాదిగ విద్యార్థి, నిరుద్యోగులకు సి ఎం రేవంత్ రెడ్డి ద్రోహం చేశారని మండిపడ్డారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ మోసానికి నిరసనగా చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ లో మాదిగ విద్యార్థులతో రాష్ట్ర యూనివర్సిటీల సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో ఎంఎస్ ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు దినేష్ మాదిగ, ఉపాధ్యక్షులు వెంకట రమణ మాదిగ, నరేష్ ,శేఖర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఘన సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


సన్మానిస్తున్న గౌడసంఘం సభ్యులు

మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పలువురని ఘనంగా సత్కరిం చారు. మండలం లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పాలెపు నరసయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. 2024 డీఎస్సీ ఫలితాలలో నూతనంగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన ఉపాధ్యాయులు రాజశేఖర్, వరుణ్, కృష్ణ మూర్తి, శేఖర్ లను, ఇటీవలే ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న సిఎచ్ బాలయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి ఆంధ్రయ్య, నిజామాబాద్ బస్ డిపో మేనేజర్ నల్ల సాయన్న మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారిని అభినందించారు. సమాజంలో ఇంతటి గౌరవం హెూదా పదవులు పొందుతున్నామంటే దానికి కారణం భారత రాజ్యాంగం, బాబాసాహెబ్ సాహెబ్ అంబేద్కర్ కృషి మాత్రమేనని సన్మాన గ్రహీతలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రత్యేకంగా బహుజన ప్రజా గాయకుడు సింగర్ మహేందర్ తన మాట పాటలతో అలరించాడు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మండల అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు సుంకరి విజయ్ కుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ జిల్లా నాయకులు ఇత్వార్ పేట్ లింగన్న, పిజిహెచ్ఎం కనుక గంగాధర్, అంబేద్కర్ యువజన సంఘ క్రియాశీల సభ్యులు సింగారి రాజేశ్వర్, ఉప సర్పంచ్ పాలపు చిన్న గంగారం, తెడ్డు రమేష్, అడ్వకేట్ పొడేటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని బొంకంపల్లి గ్రామం లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 1002 పశువులను టీకాలు వేయించారు. కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఉమామాసహెర్, ఇవిఎల్ఓ వినిత, జేవిఓ కల్యాణి, వి ఏ పాశా, గంగధర్, ఓఎస్ పుష్ప, హెచ్ఏ మహేశ్వరి, గోపాలమిత్ర సుధీర్ పాల్గొన్నారు.

దళారులనునమ్మి మోసపోవద్దు

- రామన్నపేట గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-(వేల్పూర్) ఆర్మూర్

మండలంలోని రామన్నపేట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏఎంసి చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి సెంటర్ ద్వారా వచ్చిన అవకాశంని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐకెపి అధికారులు రైతులకు, మహిళలకు ఎటు వంటి కష్టం కలుగకుండా చూడాలి అని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి వ్యవసాయ అధికారి శృతి, ఏఎంసీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్ , ఐకెపి ఏపీఎం కిరణ్ సీసీలు రవి ప్రకాష్, మురళి ఏ ఈ ఓ షబ్బీర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

- వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం సొసైటీ చైర్మన్

ధర్పల్లి: దళారులకు నమ్మి మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామడుగు సొసైటీ పరిధిలోని రామడుగు, కేసారం, మైలారం, చెల్లగర్గా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చేవరకు అరబెట్టి ధాన్యాన్ని తూకం వేయించాలని తెలిపారు. తూకం వేసిన సందర్భంలోనే ధాన్యం వివరాలను సిబ్బందితో చీటీ రాయించుకోవాలన్నారు. వారం రోజుల్లో డబ్బులు బ్యాంకుల్లో జమవుతాయని తెలిపారు. సన్నాలు, దొడ్డు రకాలను వేరు వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. సన్నాలకు ప్రభుత్వం బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. లారీ, గన్ని బ్యాగుల సమస్య లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, అన్ని గ్రామాల డైరెక్టర్లు, ఆయా గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: రైతులందరికీ గిట్టు బాటు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సహకార సొసైటీ అద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని, ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని చైర్మన్ ఎం రాంచందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఖిల్లా డిచ్ పల్లి సహకార సొసైటీ పరిధిలోని నడిపల్లి, ఘన్పూర్, నడిపల్లి తండా, దూస్గాం గ్రామాలలో సహకార సొసైటీ చైర్మన్ ఎం రామచందర్ గౌడ్, వైస్ చైర్మన్ కుమ్మరి చిన్న గంగారం,పాలకవర్గ సభ్యులు,ఏఎంసీ డైరెక్టర్ దేవకర్ణ, ఐడిసిఎంఎస్ డైరెక్టర్ న్యాస రాజేశ్వర్‌తో కలిసి వరి కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. క్వింటాలుకు రూ.5 వందల రూపాయల బోనస్ మద్దతు ధరతోపాటు అదనంగా అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిఈఓ కిషన్, దాసరి రమేష్, బాల మల్లు సాయిలు, ఏలేటి సతీష్ రెడ్డి, బూస చిన్న గంగారం, పడిగేల గంగారెడ్డి, ఎడ్ల సామ్సన్, లంబాడి హరిచంద్, వీడీసీ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.


ఆర్మూర్: రామన్న పేట్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్


ధర్పల్లి మండలంలో..

అభయపై లైంగికదాడిచేసి చంపిన దుర్మార్గులను శిక్షించాలి :ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎఫ్టియు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు భూమన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నగరంలోని ధర్నా చౌక్‌లో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. జూనియర్ డాక్టర్ అభయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని భూమన్న డిమాండ్ చేశారు. కలకత్తాలాంటి పట్టణంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ ఈ విషయంలో కఠినంగా నిర్ణయం తీసుకొని, మహిళల జోలికి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు మచ్చ మోహన్, మొగులయ్య, గంగా దాస్, వీరయ్య శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పట్టణంలోని మామిడిపల్లి ఆదర్శనగర్లో ఐయఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు మగ్గంపటేల్, వరుణారెడ్డి, అలీమ్ భాయ్, నారాటి లక్ష్మణ్, లతీఫ్, కాజా పటేల్, గంగాధర్, షమీ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన పాస్తా రాజుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొంతకాలంగా రాజు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చులకోసం పడుతున్న ఇబ్బందులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన పాస్తా రాజు వైద్య ఖర్చుల కోసం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితుడు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందించి పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రవీందర్, నాయకులు సుంకరి విజయ్ కుమార్, ఎనేడ్ల గంగారెడ్డి, పత్రి రవి, తక్కురి రాజశేఖర్, శేఖర్, రాజారెడ్డి, నరేంధర్, మారుపాక నరేష్, తదితరులు పాల్గొన్నారు.

10 నెలలైనా హామీలు అమలుకాలే

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

100 రోజుల్లో అమలు చేస్తానన్నా హామీలు, 10 నెలలు గడుస్తున్న ఇచ్చిన గ్యారంటీలకు దిక్కు లేదని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ పేదోనికి ఇవ్వని ఘనత బీ ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, వందల హామీలను చూసి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెడితే.. 100 రోజుల్లో అమలు చేస్తానన్నా హామీలు 10 నెలలు గడుస్తున్న ఇచ్చిన గ్యారంటీలకు దిక్కు లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అంటు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాదు అర్బన్ లో కట్టిన ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయ, బాగు చేసి అర్హులకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దరరాకు ఇందిరమ్మ ఇండ్లు అన్నారు. ఇప్పుడు నెల ఆఖరికి 3500 నుండి 4 వేలు ఇస్తాము అంటున్నారని, వచ్చే నెల డిసెంబర్ 9 సోనియామ్మ జన్మదినానికి అంటారేమో అని ఎద్దేవా చేసారు. అర్హులైన వారి జాబితా ప్రజాక్షేత్రంలో ఎంపిక చేసి ఇళ్లను ఇవ్వాలన్నారు. ఈ నెల ఆఖరులో ఇస్తానంటున్నా 4 వేల ఇందిరమ్మ ఇళ్లకు కూడా నిధులు వెంటనే విడుదల చేయాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక కమిటీలో కాంగ్రెస్ నాయకులను పెట్టుకొని కార్యకర్తలకు ఇస్తాము అంటే ఊరుకోమని అన్నారు. రైతు భరోసా ఎకరానికి 15 వేలు, రైతులకు, రైతు కూలీలకు 15 వేలు, 12 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం మాదిరి మాయ మాటలతో కాలం గడుపుతాం అంటే సహించేది లేదని హెచ్చరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-ధర్పల్లి

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్టు దర్పల్లి ఎస్ఐ రామకృష్ణ మంగళవారం తెలిపారు. వాహనాలు తనిఖీ చేసే సందర్భంలో మండల కేంద్రానికి చెందిన వ్యక్తి గంగాధర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా కేసు నమోదు చేసి జిల్లా మెజిస్ట్రేట్లో హాజ రుపచగా రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువడిందని తెలిపారు.

గౌడసంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు


రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ,కోటార్మూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ 14వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు నరేష్ గౌడ్ మాట్లాడుతూ మహాయజ్ఞం, మహిళలతో కుంకుమార్చన నిర్వహించామని తెలిపారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చాలా ప్రసాద్, పొద్దుటూరి మురళీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగ గౌడ్, కొటార్మూర్ గౌడ సంఘం అధ్యక్షులు నరేష్ గౌడ్, డైరెక్టర్లు సాగర్ గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దత్తు గౌడ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జిజిహెచ్ విద్యార్థికి బంగారు బహుమతి రావడం గర్వకారణం

నవతెలంగాణ-కంఠేశ్వర్


విద్యార్థిని అభినందిస్తున్న ప్రతిమారాజ్

తెలంగాణ రాష్ట్రంలోనే నిజామాబాద్ జిజిహెచ్ విద్యార్థికి మొదటిసారి బంగారు బహుమతి రావడం గర్వకారణం అని ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆస్పత్రిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ 4వ సంవత్సరం చదువుతున్న లావణ్య, ఫిబ్రవరి 2024లో జరిగిన పరీక్షలో తెలంగాణ కేఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లో ఈఎన్‌టీ సబ్జెక్టులో మొదటి స్థానాన్ని సాధించి బంగారు పతకాన్ని అందుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన సౌత్ జోన్ ఏవోఐ (ఈఎన్‌టి) సదస్సులో ఆమెకు 20 అక్టోబర్ 2024న పతకాన్ని అందించారని అన్నారు. కార్యక్రమంలో డా. హరీష్ స్వామి, ఇంచార్జ్ విభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్, డా. కాత్యాయిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే జమ చేయాలి

నవతెలంగాణ-మాక్లూర్


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పెండింగ్ బిల్లులను జమ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపగారీ రామకష్ణ అన్నారు. మండలంలోని చిన్నాపూర్ గ్రామంలోని పాఠశాలలో తపస్ ఉద్యమ కార్యాచరణ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10నెలలు కావస్తున్నా పెండింగ్ డీఏలు, పీఆర్సీ అమలు, అన్నిరకాల బిల్లులు జమకాలేదని అన్నారు. ఇందుకు నిరసనగా మంగళవారం అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. 28న తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్ర సమర్పణ, నవంబర్ 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా 23న ధర్మాగ్రహ దీక్ష ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కీర్తి సుదర్శన్, మండల బాధ్యులు బూస సురేందర్, వెంకటరమణ, బైండ్ల రాజు, దీప, సింధునీరజ, సురేందర్,ప్రవీణ్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆర్మూర్

నగరంలోని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ స్టేషన్ మేనేజర్ ఇచ్చిన సమాచారం ప్రకారం... అంకాపూర్ రైల్వే బ్రిడ్జి వద్ద రైలు పట్టాలపై ఒక గుర్తు తెలియని వ్యక్తి సుమారు (50) రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. రైల్వే స్టేషన్ మేనేజర్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశామని రైల్వే ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటన స్థలంలో మృతుని గుర్తించుటకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. శవం సగం కుళ్లిపోయింది, ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే వెంటనే 8712658591 నంబర్ సమాచారం అందించాలని తెలిపారు.

గూడ్స్ రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

గూడ్స్ రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయిరెడ్డి మంగళవారం తెలిపారు. రైల్వే ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి వయస్సు అందాజా (40) సిర్నాపల్లి-ఉప్పల్వాయి రైల్వే స్టేషన్‌ల మధ్యన గల ఉప్పల్వాయి వైపు రైల్వే గేటు దగ్గర గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడిని గుర్తిస్తే 8712658591, కానిస్టేబుల్ రవికుమార్ 9493451642కు సంప్రదించగలరని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని గాండ్లపేట్ పెద్ద వాగు బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై విక్రం తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు ఎస్సై ని సంప్రదించాలని తెలిపారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ దళిత హక్కుల పోరాట సమితి ఆర్మూర్ డివిజన్ కన్వీనర్ మాదరి నరేష్ అన్నారు. మంగళవారం పట్టణంలో డిహెచ్‌పిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నియంత పాలనకూ వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ కీ ఓట్లు వేసి గెలిపించుకున్నారని రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా హైడ్రా అంటూ ప్రజలను రోడ్డు పాలు చేయడం ఎంతవరకు న్యాయమని అన్నారు. హామీలు నేరవేర్చకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అయన అన్నారు. కార్యక్రమంలో బుజ్జి, మంగ, అరవింద్, రాము తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు కృషి చేస్తా

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలోని పోచమ్మ గల్లి అంబేద్కర్ మాల సంఘం భవనాన్ని మంగళవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సందర్శించారు. సంఘ సభ్యుల వినతి మేరకు శిథిలావస్థకు చేరుకున్న భవన పునర్నిర్మాణంకోసం కోరగా ఆయన స్పందించి సంఘ భవన నిర్మాణానికి నిధులను సమకూరేలా మంత్రుల ద్వారా చేస్తానని, మున్సిపల్ నిధులను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, కౌన్సిలర్ రింగుల భూషణ్, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు కొంతం మురళీధర్, మామిడిపల్లి మాజీ సర్పంచ్ మారుతి రెడ్డి, సంఘ గౌరవ అధ్యక్షులు మాధరి రాజన్న, మాల సంఘం అధ్యక్ష కార్యదర్శులు, అయితే శ్రీనివాస్, సుక్క నాగరాజు, మాజీ అధ్యక్ష కార్యదర్శులు పింజ సుదర్శన్, నీరడి బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమురం భీం జయంతి

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మానిక్ బండారు గ్రామంలో కొమురం భీం జయంతిని ఘనంగా ఆదివాసీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం బీం విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాయికపోడు మండల ప్రధాన కార్యదర్శి ఆకుల రవి, సభ్యులు పెద్దులు, రాస సాయిలు, మంచిప్ప భూషణ్, లక్ష్మణ్, రాములు, లక్ష్మణ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com

రాష్ట్ర స్థాయికబడ్డీ పోటీలకు పెట్‌సంగం క్రీడాకారిని ఎంపిక



నవతెలంగాణ-గాంధారి

మండలంలోని పెట్‌సంగం గ్రామానికి చెందిన జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ విద్యార్థిని రాష్ట్ర స్థాయి అండర్ 17 కబడ్డి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం కు చెందిన సుచరిత ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారా స్వామి తెలిపారు. ఈ నెల 20న నిజామాబాద్ జిల్లా స్థాయిలో జరిగిన ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీల్లో కామారెడ్డి జిల్లా నుంచి పోటీపడిన ఈమె రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వచ్చే నెల 3 నుంచి 6 వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే పోటీలకు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి ప్రాతినిధ్యం వహిస్తారని వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపికవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

క్రీడాకారున్ని అభినందించిన అధ్యాపకులు

నవతెలంగాణ-రామారెడ్డి

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 17 నుంచి 19 వరకు జరిగిన క్రీడాపోటీల్లో ఉప్పల్‌వాయ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి అథ్లెటిక్స్ అకాడమీ క్రీడాకారుడు కె.ప్రవీణ్, తెలంగాణ రాష్ట్ర రజత పతకాన్ని సాధించిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు సోమవారం క్రీడాకారుడిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రవీణ్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరాం, వైస్ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, పిడి రాజరత్నం, పిఈటి మహేష్, కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు.



మెడల్‌తో క్రీడాకారుడు

ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని జాతీయ రహదారులు 44, 161లపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టేక్రియాల్, పొందుర్తి, భిక్కనూర్ గ్రామాల వద్ద ప్రమాదాల సూచికలు ఏర్పాటు చేయాలని, స్టిక్కర్లు అంటించాలని తెలిపారు. అదేవిధంగా జంక్షన్ల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అనధికారికంగా వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేస్తే ఫైన్ విధించాలని సూచించారు. మండల స్థాయిల్లో పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలు నివేదికలు సమర్పించాలని సూచించారు. అవసరమైన బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంతాల్లో జీబ్రా సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అన్ని శాఖల సహకారంతో అరికట్టాలని వివరించారు. బ్లడ్ బ్యాంకులో అవసరమైన రక్తం అందుబాటులో ఉంచాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. గుర్తించిన స్టాప్‌లో ఆర్టీసీ బస్సులను నిలిపే విధంగా చూడాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ రఘు శంకర్, డిఎస్పీ నాగేశ్వర్‌రావు, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.చంద్రశేఖర్, జాతీయ రహదారుల అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఆసుపత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ కోసం అనుమతులకు సిఫారసు చేయాలి..

ఆసుపత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ కోసం అనుమతులకు సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్, చైర్మన్, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రతిపాదనలను సంబంధిత అధికారులు చట్టం ప్రకారం పరిశీలించి సిఫారసు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 127 ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో 19 ప్రతిపాదనలు రాగా 17 ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చేందుకు అంగీకరించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులు, ల్యాబ్‌లు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ అనుమతితో రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు.

జిల్లా కమిటీ ప్రతీ నెలకోకసారి సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని ఆదేశించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కానీ ఆసుపత్రులను తనిఖీ చేసి నోటీసులు జారీచేయడంతో పాటు ఫైన్ విధించాలని అన్నారు. రిజిస్టర్ అయిన ఆసుపత్రుల డాక్టర్లు మారితే వెంటనే ఆ సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి తెలియజేయాలని తెలిపారు. గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్యుల పేర్లు, వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని, చికిత్సలకు చెల్లించు టారిఫ్ వివరాల బోర్డులను ఏర్పాటు చేయాలని, ఫైర్ సేఫ్టీ, బయో వేస్ట్, తదితర వాటిని పరిశీలించాలని తెలిపారు. తనిఖీ కొరకు వచ్చే అధికారులకు సహకరించాలని, ప్రతీ నెల రిపోర్ట్స్ అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్రశేఖర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.ఎంవి. రమణ, ప్రాజెక్టు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచి నీటి సహాయకులకు మూడో రోజు శిక్షణ



శిక్షణనిస్తున్న అధికారి రాజేంద్రకుమార్

నవతెలంగాణ-వర్ని

మంచి నీటి సహాయకులకు మూడో రోజు నీటి సరఫరాపై జిల్లా అధికారి ఏసి రాజేంద్ర కుమార్ శిక్షణలో భాగంగా అవగాహన కల్పించారు. ఉమ్మడి వర్ని, చందూర్, రుద్రూర్, మోస్రా మండల నీటి సహాయకులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో ఆయన మాట్లాడుతూ.. ట్యాంక్‌లో నీరు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని తెలిపారు. వాటర్ పైపు లైన్ ఎక్కడ లీకేజ్ ఉంటే వెంటనే స్పందించి మరమ్మతులు చేయాలన్నారు. నీటి పైపుల కలెక్షన్ కలిపితే నీరు ప్రజలకు సక్రమంగా చేరుతుందో వాటిని గమనించి కలెక్షన్ ఇవ్వాలని అన్నారు. వారంలో ఒక సారి నీటిలో క్రిములు నశించేలా బ్లీచింగ్‌ను మోతాదులో వాడాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మున్ని, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాత్విక, అజయ్, రాజశేఖర్‌రెడ్డి, నీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని కందర్‌పల్లి చౌరస్తా సమీపంలో గల చేనులో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి 9 మంది పేకాట రాయుళ్లను అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు పేకాట స్థావరాలు నిర్వహిస్తు కేటోలు తీస్తున్నారని తరచూ స్థలాలు మారుస్తూ పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం మేరకు కందర్‌పల్లి గ్రామ శివారులోని సంజు పటేల్‌కు చెందిన కంది చేనులో పేకాటాడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.18,440 నగదు, ఐదు బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

విద్యార్థులను బడిలో చేర్పించిన సిఆర్పీలు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని బాణాపూర్ తండాలో డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి బడిలో చేర్పించినట్లు సిఆర్పీలు సంజీవులు తెలిపారు. మంగళవారం బాణాపూర్, ఉన్నప్పతాండలో గల పిల్లలను బానాపూర్ తాండ పాఠశాలకు రాకపోవడంతో వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పాఠశాలకు గత 15 రోజులుగా పిల్లలు రాకపోవడంతో తల్లిదండ్రుల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు బడి మానిపించవద్దని సూచించారు. అనంతరం బడిలో చేర్పించారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంటలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్య అధికారుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి శ్రీనివాసరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి రామచంద్ర మాట్లాడుతూ.. ఈ వ్యాధి సోకిన పశువులు నోటిలో, కాళ్లలో పుండు ఏర్పడుతున్నాయని, వీటికి టీకాలు నివారణ మార్గమని తెలిపారు. 35 మంది రైతులకు సంబంధించిన 82 గోజాతి పశువులకు, 151 గేదెలకు టీకాలు అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏడి సంజీవరావు, సిబ్బంది శ్రీనివాసరావు, నారాయణ, రమేష్, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బసవేశ్వర విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణ కేంద్రంలోని కళ్యాణి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన బసవేశ్వర విగ్రహాన్ని బుధవారం వీరశైవ లింగయ్య పీఠాధిపతులు సోమలింగ శివాచార్య స్వామీజీ ఆధ్వర్యంలో విగ్రహవిష్కరణ ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు, ఎంపీ సురేష్ సెట్కార్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు దిగంబర్, మండల అధ్యక్షులు వీరప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ మన్య ప్రభాకర్, తహసిల్దార్ మహేందర్, డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్సై మహేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు ఆహ్వాన పత్రిక అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరసేవ లింగాయత్ కార్యదర్శి బసప్ప, గౌరవ అధ్యక్షులు సంగప్ప, శేఖరప్ప, హనుమంతప్ప, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-లింగంపేట్

పెండింగ్ బిల్లులు డిఏ, పిఆర్సి వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని భవానిపేట్ పాఠశాలలో గ్రామాల్లోని ఉపాధ్యాయులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 28న మండలంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయనున్నట్టు వివరించారు. అదేవిధంగా నవంబర్ 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, నవంబర్ 23న చలో ఇందిరాపార్కు ఉపాధ్యాయ ధర్మ గ్రహ దీక్ష చేపట్టనున్నట్టు వివరించారు. ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్మబద్ధంగా ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక చెల్లింపులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన మండల కమిటీ

నవతెలంగాణ-సదాశివనగర్

ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సదాశివనగర్ నూతన మండల కమిటీని జిల్లా అధ్యక్షులు బట్టెంకి బాల్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి స్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సదాశివనగర్ మండలాధ్యక్షులుగా పలాటి బాల్‌రాజు, ఉపాధ్యక్షులుగా ఆస రాజు, గైని శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మొలిగే రమేష్, కోశాధికారిగా సిమన్ శ్రీనివాస్, కార్యదర్శులుగా సంగజడ భాస్కర్, కొర్రి నరేష్, మద్దెల సత్యం, కొర్రి శ్రీనివాస్, సలహాదారులుగా చిందం రాజయ్య, జెగ్గ బాల్‌రాజు, సింగరాయిపల్లి రాజేందర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

గిరిజనుల ఆరాధ్యదైవం కొమురం భీమ్

- బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు నవీన్‌నాయక్

నవతెలంగాణ- కామారెడ్డి

గిరిజనుల ఆరాధ్యదైవం కొమరం భీమ్ అని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు నవీన్‌నాయక్ అన్నారు. మంగళవారం భారతీయ జనతా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జల్-జంగిల్-జమీన్ అని నినదించి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు రవి, బాలు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ

నవతెలంగాణ-కామారెడ్డి

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కే.రాజనర్స్, కార్యదర్శి మహబూబ్ డిమాండ్ చేశారు. మంగళ వారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్టోబర్ 25న చలో హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నట్టు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది కార్మికులు పాల్గొంటు న్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా.. మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు కానీ అమలు కాలేవని తెలిపారు. కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాలకు రూ.30వేలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. కేటగిరి వైజ్‌గా జీతాలు పెంచాలని, డ్రైవర్లందరికీ కేటగిరి ఇవ్వాలని, వాటర్ వర్క్స్ సిబ్బందికి స్కిల్స్ వేతనం అమలు చేయాలని న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాదులో ధర్నా ఉంటుందన్నారు. ఈ ధర్నా అనంతరం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుంటే అవసరమైతే సమ్మెకు పోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యార్థులను కళాశాలకు పంపించాలి

- ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలాం

నవతెలంగాణ-లింగంపేట్

చదువుకునే పిల్లలను కళాశాలకు పంపించాలని, ఇంటివద్ద ఉంచవద్దని ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలాం సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి షేక్ సలాం అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి.నరేందర్ విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థులపై చూపాల్సిన ప్రత్యేక శ్రద్ధ, గైర్హాజరుపై చర్చించారు. విద్యార్థుల బస్సుల సమయంపై కామారెడ్డి డిపో మేనేజర్‌తో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి షేక్ సలాం మాట్లాడుతూ.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఇంటికి పరిమితం చేయవద్దని ఆయన సూచించారు. ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ కళాశాలకు ధీటుగా విద్యాబోధన చేపడుతున్నట్టు వివరించారు. విద్యార్థులు రోజువారీగా కళాశాలకు రాకుండా గైర్హాజరైతే విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో లెక్చరర్లు శివ, రాజయ్య, దుర్గయ్య, స్వామిగౌడ్, అంజమ్మ, అంజయ్య శ్రీలత, నాగు, శ్రీకాంత్ విద్యార్థులున్నారు.



మాట్లాడుతున్న అధికారి షేక్ సలాం

పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి

- మానవహారంతో నివాళి



మానవహారం చేసి నివాళులర్పిస్తున్న ప్రజలు, పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసులు, ప్రజలు కలిసి మంగళవారం ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణంలోని అశోక్ నగర్ చౌరస్తా, మున్సిపల్ ఆఫీస్, నిజాంసాగర్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం, రైల్వే స్టేషన్ చౌరస్తా, ధర్మశాల, పొట్టి శ్రీరాములు విగ్రహం, గంజ్ చౌరస్తా వద్ద, ఇదివరకే పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా, ఆయా చౌరస్తాలలో విద్యార్థుల ద్వారా మానవహారం చేసి, పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, తదుపరి భారత జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతేగాక వివిధ పాఠశాలల విద్యార్థులకు పోలీస్ అమరవీరుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ రాజారాం, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు కమిటీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యువజన సంఘం సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల అధ్యక్షులు మర్లు సాయిబాబా తెలిపారు. 11వ వార్డు కమిటీ అధ్యక్షులుగా బి.రమేష్, ఉపాధ్యక్షులుగా బి.సాయిబాబా, బి.రాజు, ప్రధాన కార్యదర్శిగా భాను, కార్యదర్శులుగా అశోక్, జి.గంగారంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అవినీతిని వ్యతిరేకిస్తూ అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం పెంపొందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుసులకంటి సాయిలు, కార్యదర్శి ఎల్లుబాబు, మొగులయ్య, సలహాదారులు భూమయ్య, గంగారం తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎల్లారెడ్డి మండలాధ్యక్షులు ఎఱ్ఱ కిషన్ తెలిపారు. మండలంలోని అడివి లింగాల గ్రామంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులుగా ఎస్ పోచయ్య, ఉపాధ్యక్షులుగా సల్మాన్ రాజ్, ప్రధాన కార్యదర్శిగా సంజీవులు, దేవదాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి శివానందం, టౌన్ అధ్యక్షులు నరేష్, అడవి లింగాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

వంట మనిషి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల కస్తూర్బాగాంధీ, ఆదర్శ పాఠశాల వసతి గృహాల్లో విద్యార్థులకు వంట చేయడానికి వంట మనిషి పోస్టుల దరఖాస్తులకు ఆహ్వాని స్తున్నట్లు ఎంఈఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 23 నుంచి 25వరకు ఎన్ని ఒక కార్యాల యంలో దరఖాస్తులు స్వీకరించి ఆయన పేర్కొన్నారు. ఈ నెల 29న ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పలువురికి పరామర్శ.. ఆర్థిక సహాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన బాధిత కుటుంబాలను నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నారెడ్డి మోహన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్ వారి తల్లి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ధైర్యంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ బాధిత కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి పలువురికి నారెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, కాంగ్రెస్ నాయకులు తూర్పు రాజు, బండి ప్రవీణ్, గణేష్, రత్నాకర్, రెడ్డినాయక్, నామాల రవి, బిపేట నర్సింలు, చింతకుంట కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 10 నాణేలపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్

హైదరాబాద్: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, తెలంగాణలోని 33 జిల్లాల్లో విస్తరించిన తన 430 శాఖలు మరియు 542 బీసీల ద్వారా రూ.10 నాణేల స్వీకరణపై రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ (పిఎసి) నిర్వహించింది. ?10 నాణేల చట్టపరమైన చెల్లుబాటుకు సంబంధించి ఉన్న అపోహలను తగ్గించడం, రూ.10 నాణేలపై ఎక్కువ నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడే ఉద్దేశంతో పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ రిజర్వ్ బ్యాంకు, హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం సహకారాన్ని అందించింది. ఈ క్యాంపెయిన్‌లో బ్యాంక్ మొత్తం రూ.10.96 లక్షల విలువైన రూ.10 నాణేలను పంపిణీ చేసింది/మార్పిడి చేసింది. ఈ కార్యక్రమాన్ని మొదటిగా తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకు నిర్వహించింది. గత ఏడాది రూ.16.90 లక్షల విలువైన రూ.10 నాణేలు పంపిణీ చేయబడ్డాయి/మార్పిడి చేయబడ్డాయి.

దుబాయ్ నుండి టాప్ 10 దీపావళి బహుమతులు

హైదరాబాద్: దుబాయ్ దాని సందడిగా ఉండే మార్కెట్ ల నుండి ఆధునిక మాల్స్ వరకు, దాని గొప్ప సంస్కృతి మరియు శక్తివంతమైన స్ఫూర్తిని ప్రతిబింబించే ప్రత్యేకమైన మరియు అద్భుతమైన బహుమతుల శ్రేణిని అందిస్తుంది. సాంప్రదాయం, విలాసంతో మిళితమైన నగరం, దుబాయ్. దీపావళి కోసం పండుగ బహుమతులను కనుగొనడానికి సరైన గమ్యస్థానం. ఈ ఎంపిక చేసిన బహుమతులతో దుబాయ్‌ని మీ ఇంటికి తీసుకురండి, అవి మీ వేడుకలను మరింత శోభాయమానంగా మారుస్తాయి.

అమెజాన్.ఇన్‌లో ధనత్రయోదశి డీల్స్

బెంగళూరు: ఈ ధనత్రయోదశికి, సరికొత్త టెక్ గాడ్జెట్స్, ఆటోమొబైల్స్, గోల్డ్, పండగ అవసరాలపై ఉత్తమమైన అవసరాలను కోరుకునే కస్టమర్ల కోసం సమగ్రమైన షాపింగ్ గమ్యస్థానాన్ని అమెజాన్. ఇన్ అందిస్తోంది. 100% పిన్ కోడ్స్కు డెలివరీ అందచేయడం ద్వారా, స్టోర్ సాటిలేని ఎంపిక, సౌకర్యం ద్వారా షాపింగ్ అనుభవాన్ని అందిస్తోంది. అమెజాన్. ఇన్ శామ్సంగ్ గాలక్సీ, విడాతో సహా ధంతేరస్ స్టోర్లో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్స్, ఆధునిక టెక్, ఎథ్నిక్ దుస్తులు, గృహోపకరణాలు, శుభప్రదమైన డెకార్, సౌందర్య ఉత్పత్తులు, గోల్డ్ సహా విస్తృతమైన కలక్షన్ ఉంది. కస్టమర్లు యాపిల్, శామ్సంగ్, వన్ ప్లస్, తనిష్క్, టైటాన్, బిబా, హాకిన్స్, గివా, ఓలా, విడా వంటి ప్రముఖ బ్రాండ్స్ నుండి ప్రత్యేకమైన డీల్స్ను పొందవచ్చు, కల్యాణ్ జ్యువలర్స్ 24 క్యారెట్ గోల్డ్ బార్స్, తనిష్క్ ఈ గిఫ్ట్ కార్డ్, శ్రీరామ్ సాలిడ్ సిల్వర్ విగ్రహం, హాకిన్స్ కిచెన్ గిఫ్ట్ ప్యాక్ వంటి ఆఫర్లు ఉన్నాయి.

పారిశ్రామికవేత్తలకు సమయం ఆదాకు.. గో డాడీ ఐరో సొల్యూషన్ సహాయం

హైదరాబాద్: చిన్న వ్యాపారాల కోసం, ప్రతి సెకను ఆదా చేయడం, ఖర్చు చేసే ప్రతి రూపాయి సద్వినియోగం కావటం ఆ వ్యాపార మనుగడ, అభివృద్ధి చెందడం మధ్య వ్యత్యాసం చూపుతుంది. గోడాడీ ఇటీవల 94శాతం భారతీయ చిన్న వ్యాపార యజమానులు తమ వ్యాపారాలలో ఏఐని జోడించడం ద్వారా సానుకూల ప్రభావం చూడగలుగుతున్నారని కనుగొంది. గోడాడీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లౌరా మెస్సర్స్మిట్ మాట్లాడుతూ... ఏఐ-శక్తితో కూడిన గోడాడీ ఐరో, నిరంతరం అభివృద్ధి చెందుతుందని, మెరుగు పడుతుందన్నారు. చిన్న వ్యాపారాలు తాజా సాంకేతికతలో ముందంజలో ఉండేలా చూస్తుందన్నారు. చిన్న వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బంది లేని, స్పష్టమైన పరిష్కారాలను అందించడం ద్వారా మనకు తెలిసిన రీతిలో వాడుక పరంగా సౌలభ్యంతో సరికొత్త ఏఐ సాంకేతికతను మిళితం చేసే అత్యాధునిక సాధనాలతో వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం తమ లక్ష్యమన్నారు.

39 దేశాలకు కేర్ ఎడ్జ్ సావరిన్ రేటింగ్స్

ముంబై: భారతదేశంలోని ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలలో ఒకటైనకేర్ రేటింగ్స్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ కేర్ ఎడ్జ్ 39 దేశాలకు సావరిన్ రేటింగ్స్ ఆఫ్ గ్లోబల్ ఎకానమీస్ యొక్క సావరిన్ రేటింగ్లపై తన నివేదికను ఈరోజు ఆవిష్కరించింది. కేర్ ఎడ్జ్ భారతదేశానికి బిబిబిం దీర్ఘకాలిక విదేశీ కరెన్సీ రేటింగ్ను కేటాయించింది, ఇది భారత ఆర్థిక వ్యవస్థ యొక్క స్థితిస్థాపకమైన పోస్ట్-పాండమిక్ రీబౌండ్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడిపై పెరిగిన దృష్టి ఆధారంగా. ఔట్లుక్ సాధారణ ప్రభుత్వ రుణంలో అంచనా వేయబడిన తగ్గింపుకు కారణమవుతుంది, అయినప్పటికీ క్రమంగా, ఆరోగ్యకరమైన నామమాత్రపు జీడిపి వృద్ధికి సహాయం చేస్తుంది మరియు ఆర్థిక ఏకీకరణపై దృష్టిని కొనసాగించింది. కేర్ ఎడ్జ్ జీడిపికి సాధారణ ప్రభుత్వ రుణాన్ని 2030 నాటికి 78%కి మరియు 2035 నాటికి 73.5%కి తగ్గించాలని అంచనా వేస్తుంది. అయినప్పటికీ, ఇప్పటికీ ఎలివేట్ చేయబడిన సాధారణ ప్రభుత్వ రుణం మరియు బలహీనమైన రుణ స్థోమత కీలకమైన క్రెడిట్ పరిమితులుగా మిగిలి ఉన్నాయని విశ్వసిస్తోంది కేర్ ఎడ్జ్ గ్లోబల్ ప్రకారం, భారతదేశం యొక్క క్రెడిట్ మదింపు దాని పెద్ద మరియు విభిన్న ఆర్థిక నిర్మాణంతో పాటు దాని ఆరోగ్యకరమైన వృద్ధి పనితీరు నుండి లాభాలను పొందుతుంది. కేర్ ఎడ్జ్ రాబోయే కొన్ని సంవత్సరాలలో జీడిపివృద్ధిని 6.5-7% పరిధిలో అంచనా వేస్తోంది. అదనంగా, భారతదేశం అధిక విదేశీ మారక నిల్వలు మరియు తక్కువ స్థాయి బాహ్య రుణాలు దాని మొత్తం క్రెడిట్ ప్రొఫైల్కు మద్దతు ఇచ్చే అనుకూలమైన బాహ్య స్థితికి దోహదం చేస్తాయి. అయినప్పటికీ, ఈ సానుకూలతలు అధిక సాధారణ ప్రభుత్వ రుణం మరియు బలహీనమైన రుణ స్థోమతతో సమతుల్యంగా ఉంటాయి. దేశం తక్కువ తలసరి ఆదాయం మరియు అధిక చమురు దిగుమతి ఆధారపడటం (దీ85%) కలిగి ఉంది, ఇది ప్రపంచ చమురు ధరల షార్ల నుండి ఉత్పన్నమయ్యే దాని దుర్బలత్వాన్ని పెంచుతుంది.

తన డిక్షనరీ పోర్ట్ ఫోలియోకు 13వ భారతీయ భాషను జోడించిన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్

హైదరాబాద్: తమిళం, సంస్కృత, తెలుగు, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, పాళీ, ప్రాకృతం, అస్సామీ, బెంగాలీ, ఒడియా భాషలను కలుపుకుని కేంద్ర మంత్రివర్గం గత వారం భారతదేశపు క్లాసికల్ లాంగ్వేజెస్ జాబితాను 11కి విస్తరించింది. 2005లో క్లాసికల్ హోదాను పొందిన సంస్కృతాన్ని ప్రోత్సహించడానికి విద్యా మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంది. ఈ కొత్త ఆక్స్ఫర్డ్ సంస్కృతం-హిందీ-ఇంగ్లీష్ డిక్షనరీలో సంస్కృతం నేర్చుకునే వారి కోసం జాగ్రత్తగా ఎంపిక చేసిన 25,000 పదాలు ఉన్నాయి. పదాల ఔచిత్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి సంస్కృత విద్యార్థి ఇప్పటి నుండి పదేళ్లలో సింపుల్ స్టాండర్డ్ సంస్కృతంలో నిష్ణాతులవ ఎతారు. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుమంత దత్తా మాట్లాడుతూ... ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్, భాషా వైవిధ్యం, జ్ఞాన వ్యాప్తికి ప్రపంచ నిబద్ధతను పెంపొందించడం, భాషల పరిరక్షణ, సుసంపన్నత కోసం అంకితం చేయబడిం దన్నారు. ఈ త్రిభాషా నిఘంటువు భాషా అభ్యాసాన్ని, మన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడంలో తమ నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఎన్ఎస్ఈపీ 2020, ఎన్సీఎఫ్ 2023 మార్గదర్శకాలకు అనుగుణంగా సంస్కృతం నేర్చుకునే ప్రయాణాన్ని ప్రారంభించే విద్యార్థులకు ఇది విలువైన వనరు అన్నారు. ఓయూపీ పబ్లిషింగ్ హిస్టరీ, రిచ్ లెగసీలో ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు ముఖ్యమైన భాగం, మమ్మల్ని ప్రపంచంలోని ప్రముఖ డిక్షనరీ పబ్లిషర్గా మార్చాయన్నారు. 50కి పైగా భాషల్లో ప్రచురించబడిన ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భాషా అభ్యాసకులకు విశ్వసనీయ వనరుగా ఉన్నాయన్నారు.


రూ 47.65 కోట్ల లాభాన్ని ఆర్జించిన ఒలెక్ట్రా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఈ ఏడాది సెప్టెంబర్ 30తో ముగిసిన రెండో త్రైమాసికానికి రూ 47.65 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఈ మేరకు సోమవారం కంపెనీ తన ఫలితాలను ప్రకటించింది. త్రైమాసికంలో అధిక డెలివరీల ఫలితంగా గణనీయమైన ఆదాయ వృద్ధి నమోదు చేసిందని కంపెనీ తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 90 శాతం పెరుగుదలను సూచిస్తుంది. గత ఏడాది 154వాహనాలను డెలివరీ చేయగా, ఈ ఏడాది 315 ఎలక్ట్రిక్ వాహనాలను పంపిణీ చేసిందని పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం రూ. 26.57 కోట్లతో పోలిస్తే 144 శాతం పెరుగుదలతో రూ.64.83 కోట్ల ఆదాయం పెరిగిందని వెల్లడించింది. మొత్తంగా రూ. 47.65 కోట్ల లాభం వచ్చిందని తెలిపింది.

15 రోజుల్లో డ్రోన్ పాలసీ

- ఓర్వకల్లులో హబ్
- సమ్మిట్ ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- అబ్బురపర్చిన విన్యాసాలు



అమరావతి: పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు, విద్యావేత్తల నుండి సలహాలు, సూచనలు తీసుకుని 15 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ డ్రోన్ పాలసీని ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ, ఎపి డ్రోన్ కార్పొరేషన్ సంయుక్తంగా మంగళగిరిలోని సికె కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసి జనార్ధనరెడ్డి తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో 300 ఎకరాలను డ్రోన్ హబ్ కోసం కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. హబ్ ఏర్పాటు అనంతరం 35 వేల మందికి డ్రోన్ పైలట్లగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ హబ్‌లోనే డ్రోన్ల తయారీ రంగాన్ని ప్రారంభిస్తామని, దీనికి సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డ్రోన్ సిటి ఆఫ్ ఇండియాగా అమరావతిని తీర్చిదిద్దడం తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే కాలమంతా డేటాదేనని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్‌తో డేటా ను ఉపయోగించి నిర్దిష్టమైన సమాచారాన్ని పొందవచ్చని చెప్పారు. ఎపి డ్రోన్ కార్పొరేషన్ సిఎం సమక్షంలో క్వాలిటి కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తిరుపతి ఐఐటిలతో ఎంఓయూ కుదుర్చుకుంది. డ్రోన్ ఎకో సిస్టమ్ కొరకు స్ట్రాటజీ ఫ్రేమ్ వర్క్ కాన్సెప్ట్ పేపర్‌ను విడుదల చేసిన అనంతరం డ్రోన్ ఎక్స్‌పోను సిఎం చంద్రబాబు ప్రారంభించారు.

ప్రపంచ డ్రోన్ హబ్‌గా ఎపి : రామ్మోహన్‌నాయుడు

ప్రపంచ డ్రోన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి బాధితులకు ఆహారం, నీరు పంపిణీ చేయడం సరికొత్త విప్లవమన్నారు. దీనిపై ప్రధాని మోడీ సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. దేశంలో పదేళ్ల కిందట 74 ఎయిర్ పోర్ట్‌లుంటే ఇప్పుడు ఆ సంఖ్య 157కు చేరిందన్నారు. పౌర విమానయానం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి వుంలున్‌మంగ్ వుల్నమ్, డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు స్మిత్ షా, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఐ అండ్ ఐ శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, డ్రోన్ కార్పోరేషన్ ఎండి కె.దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన డ్రోన్ షో: ఐదు గిన్నిస్ రికార్డులు

ఈ సదస్సు అనంతరం కృష్ణా నది తీరాన పున్నమి ఘాట్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన డ్రోన్ షో ఆహుతులను అకట్టుకుంది. 5,500 డ్రోన్లతో రంగురంగుల కాంతుల్లో అనేక చిత్రాలను ప్రదర్శించారు. డ్రోన్ షో గురించి విస్తృత ప్రచారం నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో జనం కృష్ణా తీరానికి తరలివచ్చారు. విజయవాడలోని ఐదు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ డిస్‌ప్లేల ముందు కూడా ప్రజలు బారులు తీరి డ్రోన్‌షోను తిలకించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన లేజర్‌షో, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ బుక్ ప్రతినిధులు అమరావతి డ్రోన్‌షో చరిత్ర సృష్టించినట్లు ప్రకటించారు. అమరావతి డ్రోన్‌షోలో ఐదు గిన్నిస్ రికార్డులు నమోదైనట్లు వారు తెలిపారు. లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ సృష్టికి, లార్జెస్ట్ ఫ్లేస్ ఫార్మేషన్ డ్రోన్లతో అతిపెద్ద జెండా ప్రదర్శన, ఏరియల్ లోగోల్లో ఈ రికార్డులకు సంబంధించిన సర్టిఫికేట్లను వారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేశారు. అంతకుముందు డ్రోన్ షోను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర పౌర విమానయాల శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. అమరావతి డ్రోన్ హ్యాక్‌థాన్‌లో విజేతలుగా ఎంపికైన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రైజ్ మనితోపాటు సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మంత్రులు కె.అచ్చెన్నాయుడు, బిసి జనార్ధనరెడ్డి, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయం



ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

- పోలీసు రిక్రూట్‌మెంట్, ఆర్మీ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు
- పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎస్సీ, ఎస్టీ హబ్ సెల్ ఏర్పాటు :నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిరుద్యోగ యువతకు ఉపాధిపై నిర్వహించిన అవగాహనా సదస్సును ఎంపీ డాక్టర్ మల్లు రవితో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కుచకుళ్ల రాజేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. పార్లమెంట్ పరిధిలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, ఆర్థికంగా ఎలా బలపడాలి, వారి ప్రాంతాలకు ఎలాంటి పరిశ్రమలు కల్పించాలనే వాటిపై అవగాహనా సదస్సు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. దేశంలోనే మొదటిసారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అవగాహనా సదస్సు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు, బలహీన వర్గాల యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో దేశంలోని వివిధ ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో స్థానిక ఎన్జీవో సంస్థ అవార్డు సహకారంతో అవగాహనా సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశంలోని వివిధ రకాల బ్యాంకులు అందిస్తున్న రుణాలు, సబ్సిడీలతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించడానికి కావాల్సిన వనరులు, నైపుణ్యాలు, పెట్టుబడి తదితర పలు అంశాలపై వివరించారు. బ్యాంకుల చైర్మెన్‌లతో మాట్లాడి స్థానిక యువతకు బ్యాంకులు త్వరితగతిన రుణాలు అందించేలా చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ ద్వారా జిల్లాకు ఒకటి చొప్పున ఏడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నామని హామీ ఇచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన యువత సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ దిశగా ప్రయత్నాలు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, మెగా రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఒబెదుల్లా కొత్వాల్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లా కలెక్టర్లు, మూడు జిల్లా అదనపు కలెక్టర్లు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు, జాతీయ, రాష్ట్ర, జిల్లాల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టీజీఎస్పీ కానిస్టేబుళ్లకు ఒకే చోట డ్యూటీ వేయాలి

- ఆయా కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల నిరసన
- కుటుంబాలకు దూరమవుతున్నారని ఆందోళన
- ఖమ్మం ప్రధాన రహదారి గవిచర్ల క్రాస్ వద్ద ఆందోళన
- అడ్డుకున్న స్థానిక పోలీసులు



నవతెలంగాణ-సంగెం

మామునూర్ ఫోర్త్ బెటాలియన్ టీజీఎస్పీలో పని చేసే కానిస్టేబుళ్లకు కనీస సెలవులు ఇవ్వకుండా, కుటుంబాలకు దూరం చేస్తూ వెట్టిచాకిరీ చేయిస్తున్నారంటూ ఆయా కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మంగళవారం వరంగల్ జిల్లా ఖమ్మం ప్రధాన రహదారి రంగశాయిపేట-గవిచర్ల క్రాస్‌రోడ్ వద్ద సుమారు 25 నుంచి 35 మంది రిజర్వ్డ్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీజీఎస్పీలో పని చేసే వారికి సివిల్, ఏఆర్ లాగా ఒకే దగ్గర ఐదేండ్లు డ్యూటీ ఉండి కుటుంబాన్ని చూసుకునేలా మార్పు తేవాలని కోరారు. రిజర్వుడు పోలీసుల బాధలను అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించారు. పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కొత్త డీజీపీ కానిస్టేబుళ్లను కుటుంబాలకు దూరంచేసే నిర్ణయం తీసుకోవడంపై కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. కాగా, నిరసన విషయం తెలుసుకున్న ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్.. నిరసన తెలుపుతున్న ప్రదేశానికి చేరుకుని కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి వారిని కమాండెంట్ ఆఫీస్‌కు తరలించారు. అక్కడ వారితో ఆయన మాట్లాడినట్టు సమాచారం. ఇదిలా ఉండగా కానిస్టేబుళ్ల భార్యలు నిరసన తెలుపుతున్నారన్న విషయాన్ని గ్రహించిన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా ఫోర్త్ బెటాలియన్ నుంచి నిరసనకారులు ఒక్కొక్కరు ఆటోల్లో గవిచర్ల క్రాస్‌రోడ్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు.

భవిష్యత్ అవసరాల మేరకు ప్రతిపాదనల్లో మార్పులు

- టీవీవీపీ హాస్పిటళ్ల పై అస్కి ప్రతిపాదనలకు మంత్రి దామోదర సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్‌గా బలోపేతం చేయడానికి అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (అస్కి) రూపొందించిన ప్రతిపాదనల్లో మార్పులు చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. మంగళవారం మంత్రి టీవీవీపీ హాస్పిటళ్ల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్పుల సమయంలో ఓపీ, ఐపీ, బెడ్ల సంఖ్యను దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం ఆస్పత్రుల్లో క్లినికల్, నాన్ క్లినికల్ స్టాఫ్ పాటర్న్ ఉండాలని తెలిపారు. అదనపు పోస్టుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సర్వీస్ మ్యాటర్, ఉద్యోగుల పదోన్నతుల్లో న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. వీవీపీని సెకండరీ హెల్త్‌కేర్ డైరెక్టరేట్‌గా మార్చడం కోసం రూపొందించిన ప్రతిపాదనలపై అస్కి కన్సల్టెంట్స్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

చాలాచోట్ల డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ టీచింగ్ హాస్పిటల్స్ కిందకు వెళ్లిపోయాయనీ, కొన్ని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు వీవీపీ పరిధిలోకి వచ్చాయని అధికారులు మంత్రికి తెలిపారు. వీవీపీ పరిధిలోకి వచ్చిన పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలకు అవసరమైన స్టాఫ్‌తోపాటు, ఏమేం పరికరాలు అవసరమో ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి సూచించారు. జనరల్ మెడిసిన్, సర్జరీ, గైనిక్, పీడియాట్రిక్ వంటి బేసిక్ వైద్య సేవలు అన్నీ వీవీపీ హాస్పిటళ్లలో అందుబాటులో ఉండాలన్నారు. 85 శాతం మంది రోగులకు జిల్లాల్లోనే వైద్యం అందించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యం అని, ఈ లక్ష్యం నెరవేరాలంటే జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు.

త్వరలో వరంగల్ హాస్పిటల్స్ పర్యటించనున్న మంత్రి

హన్మకొండలోని కాకతీయ మెడికల్ కాలేజీ, దానికి అనుబంధంగా ఉన్న ఎంజీఎం, సీకేఎం, జీఎంహెచ్, టీబీ, కంటి దవాఖానాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షించారు. ఎంజీఎం హాస్పిటల్‌లో రోగుల ఇక్కట్లపై ఆరా తీసిన మంత్రి, అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఎన్నికోట్లు ఖర్చు చేసినా, అంతిమంగా ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులు, డాక్టర్లదేనన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలనీ, వాటిని పరిష్కరించే బాధ్యత తమదన్నారు. ఏయే సమస్యలు ఉన్నాయో, ఏమేం అవసరాలు ఉన్నాయో రెండ్రోజుల్లో పూర్తి వివరాలతో ప్రతిపాదనలు అందించాలని మంత్రి ఆదేశించారు. కొత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి వచ్చే వరకూ ఇప్పుడున్న హాస్పిటల్స్‌లో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు అందించాలన్నారు. ఇందుకోసం అవసరమైన రిపేర్లు చేయించాలని అధికారులకు సూచించారు. పేషెంట్ల పట్ల సానుభూతితో, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అధికారుల మధ్య సమన్వయ లోపం ఉండకూడదని తెలిపారు. త్వరలో స్వయంగా తానే ఎంజీఎంకు వస్తాననీ, అన్ని వార్డులు పరిశీలిస్తానని మంత్రి తెలిపారు. కేఎంసీ పరిధిలోని 5 హాస్పిటళ్లలో 1,525 బెడ్లు అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు వివరించారు. ఇందుకు అనుగుణంగా ఏమేం కావాలో ప్రతిపాదనలు పంపాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్, డీఎంఈ (అకాడమిక్) శివరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలే లక్ష్యం

- ప్రతి పంచాయతీని సమర్థ, పారదర్శక, బాధ్యతాయుత కేంద్రంగా మారుస్తాం
- జీపీలకు 22,164 కంప్యూటర్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదం : కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేస్తామనీ, సమర్థవంత, పారదర్శక, బాధ్యతాయుత కేంద్రంగా ప్రతి పంచాయతీని మారుస్తామని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ అన్నారు. పంచాయతీ సమ్మేళన్ సిరీస్‌లో భాగంగా హైదరాబాద్‌లోని ఎన్‌ఐఆర్‌డీపీఆర్‌లో 'జీవన సౌలభ్యం.. చివరి అంచెవరకూ మెరుగైన సేవలు' అనే అంశంపై తొలి ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్వావలంబనకు, ప్రజలు స్వచ్ఛందంగా పన్ను చెల్లించేం దుకు సమర్థవంతమైన సేవలందించడం కీలకమని చెప్పారు. అప్పుడే సొంత ఆదాయ మార్గాల ద్వారా పంచాయతీలు స్వావలంబన సాధించగలుగుతాయన్నారు. సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తోన్న రాష్ట్రాల్లో అనుసరిస్తున్న నమూనా ప్రక్రియలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేసే కృషి జరగాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకూ కంప్యూటర్లు అందుబాటులో లేని వివిధ రాష్ట్రాల్లోని గ్రామ పంచాయతీలకు 22,164 కంప్యూటర్లను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. 3,301 గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చిందని గుర్తుచేశారు. ఎన్‌ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో సానుకూల మార్పును తీసుకురావాల్సిన బాధ్యత పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని నొక్కి చెప్పారు. పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులను అత్యాధునిక పరికరాలు, సాంకేతికతో సన్నద్ధం చేయడం ద్వారా క్షేత్రస్థాయి నుంచే పరిపాలనా విప్లవానికి రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అలోక్ ప్రేమ్ నగర్ మాట్లాడుతూ..ఎన్‌ఐసీకి చెందిన సర్వీస్‌ప్లస్, యునిసెఫ్‌కు చెందిన రాపిడ్ ప్రోతో సహా వివిధ డిజిటల్ సదుపాయాల గురించి ప్రస్తావించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా ఉపయోగించడం, సహకార అభ్యసనపై దృష్టి సారించడం వల్ల భవిష్యత్ పంచాయతీ సమ్మేళనాల్లో జరిగే ప్రాంతీయ వర్క్‌షాప్‌లకు కొత్త ప్రామాణికతను నిర్దేశించవచ్చునన్నారు. భాషిని ప్లాట్‌ఫామ్ ద్వారా హైదరాబాద్ పంచాయతీ సమ్మేళనాన్ని బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగుతో సహా పదకొండు భాషల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. దీంతో అన్ని భాషల వారికి అవసరమైన సమాచారాన్ని సమర్థవంతంగా అందించగలుగుతామన్నారు. తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ.. సృజనాత్మక విధానాల పై చర్చించడం, క్షేత్రస్థాయిలో సేవలను పెంపొందించడం కోసం అనుభవాలను పంచు కోవడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మిజోరం, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని ప్రజలకు సేవలందించడంలో సవాళ్లు, అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

5 శాతం పెరిగిన గృహ విక్రయాలు

- గత మూడు నెలల్లో 8 నగరాల్లో 87,108 యూనిట్ల సేల్ : నైట్ ఫ్రాంక్ ఇండియా

న్యూఢిల్లీ: జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎనిమిది ప్రధాన నగరాల్లో గృహాల వి క్రయాలు 5 శాతం వృద్ధిని నమోదు చేశా యి. రూ.1కోటికి పైగా ఖరీదు చేసే ప్రీమియం హౌసింగ్కు డిమాండ్ కారణంగా హౌసింగ్ విక్రయాలలో పెరుగుదల ఉంది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతం మినహా అన్ని మార్కెట్లలో గృహాల విక్రయాలు వృద్ధిని చూశాయి. రియల్ ఎస్టే ట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా గురువారం వెబినార్ ద్వారా 2024 క్యాలెండర్ ఇయర్ మూడో త్రైమాసికానికి తన నివేదిక 'ఇండియా రియల్ ఎస్టే ట్' నివేదికను విడుదల చేసింది. రెసిడెన్షియల్ మా ర్కెట్లో మొమెంటం 2024లో బాగా పెరిగింది. వ ర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్సును ఉద్దేశించి నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బైజల్ మాట్లాడుతూ, రూ.1 కోటి కంటే ఎక్కువ ఖరీదు చేసే ప్రీమియం హౌసింగ్లకు డిమాండ్ కారణం గా హౌసింగ్ అమ్మకాల వృద్ధి వ చ్చింది. సవాళ్ల కారణంగా ఈ కే టగిరీలో అమ్మకాలు క్షీణించా యన్నారు. నివేదిక ప్రకారం, ఢి ల్లీ ఎన్సిఆర్ మినహా అన్ని మా ర్కెట్లలో గృహాల విక్రయాలు పెరి గాయి. ఇక్కడ అమ్మకాలు 7 శా తం వార్షికంగా తగ్గాయి. ముం బైలో అత్యధికంగా 24,222 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. పెద్ద మార్కెట్లలో బెంగళూరులో అత్యధికంగా 14,604 యూనిట్లతో 11% వృద్ధిని సాధించింది. పుణెలో గృహాల విక్రయాలు 1% పె రిగి 13,200 యూనిట్లకు చేరుకోగా, హైదరాబాద్ లో డిమాండ్ 9% పెరిగి 9,114 యూనిట్లకు చేరు కుంది. అహ్మదాబాద్లో 11% వృద్ధితో 4,578 యూనిట్లకు చేరుకోగా, కోల్కతాలో 14% వృద్ధితో 4,309 యూనిట్లకు చేరుకుంది.